





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

PEN POWER TELUGU DAILY

ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 216 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 12 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 216 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 12 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur




## వచ్చే వారం నుంచి రూపాయి ఖర్చు లేకుండా పట్టా రిజిస్ట్రేషన్

- మంగళగిరిలో మన ఇల్లు-మన లోకేశ్ కార్యక్రమం
- ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారా లోకేశ్
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్నానని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:వచ్చే వారం నుంచి రూపాయి ఖర్చు లేకుండా ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, రెండేళ్లలో ఇంటి పట్టా అమ్ముకునే హక్కు కూడా వస్తుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మన ఇల్లు-మన లోకేశ్ కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు మధ్యాహ్నం మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సభలో తాడేపల్లి మహానాడు ప్రాంతానికి చెందిన 430 మంది పేదలకు శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. నేడు మొత్తం 1030 పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు.

### గతంలో ఇంటి పట్టాల కోసం చెప్పులరిగేలా తిరిగినా పట్టించుకోలేదు

దశాబ్దాల కల అయిన శాశ్వత ఇంటి పట్టాలు అందించాలని ఇక్కడి ప్రజలు కోరారు. ఏడాదిలోగా బట్టలు పెట్టి మొదటి దశ ఇంటి పట్టాలు ఇస్తానని చెప్పా. 11 నెలల్లో హామీని నిలబెట్టుకునేందుకే మీ ముందుకు వచ్చా. గతంలో ఇంటి పట్టాల కోసం చెప్పులరిగేలా తిరిగారు. జిరాక్స్ లకు, అర్జీలకే వేలరూపాయలు ఖర్చు చేశారు. కానీ ఎవరూ పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వంలో యుద్ధప్రాతిపదికన కొలతలు తీశాం. ఆ వివరాలన్నీ వచ్చిన వెంటనే కేబినెట్ లో చర్చించి పాలసీ తీసుకువచ్చాం.

వివరాలు 2లో..





## అంగరంగ వైభవంగా స్వామివారి తెప్పోత్సవం

- గౌతమి గోదావరి నదిపై శ్రీవారు తెప్పోత్సవం
- స్వామివారి నదిపై విహరిస్తుంటే సూచిన కన్నులు చల్లనా చూడని కనులు దండగా

ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 11: కోనసీమ తిరుమల వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ భూ సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుచున్నవి శుక్రవారంస్వామి వారి మేలుకొలుపుసేవ, అలంకరణోత్సవం, సుప్రభాత సేవ ఆలయ అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. గౌతమీ నదీ తీరాన నుంచి తీర్థపు బిందె తీసుకొని వచ్చుట, స్వామి వారికి నిత్యార్చన,జరిపించారు. ఆలయ అర్చకులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు బృందం నిత్య హెూమములు, దిగ్ దేవతా బలిహారణ, ద్రవిడ వేదపారాయణ, నీరాజన మంత్రపుష్పములతో స్వామివారి పూజా కార్యక్రమం నిర్వహించారు.

వివరాలు 2లో..

## నితీశ్ మరికొన్ని రోజులు మాత్రమే సీఎంగా ఉంటారు

- సీఎం నితీశ్ కుమార్ భవితవ్యంపై ప్రశాంత్ కిశోర్ కీలక వ్యాఖ్యలు
- నితీశ్ ను బీజేపీ మరోసారి సీఎంగా అంగీకరించబోదని వ్యాఖ్య
- ఇండియా కూటమి తరపున గెలిచినా సీఎం కారన్న పీకే




పెన్ పవర్ డెస్క్:బీహార్ సీఎం నితీశ్ కుమార్ గురించి ప్రముఖ రాజకీయ వ్యూహకర్త, జన్ సూరజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. నితీశ్ కుమార్ చివరి రాజకీయ ఇన్నింగ్స్ లో ఉన్నారని చెప్పారు. ఆయన మరికొన్ని రోజులు

వివరాలు 2లో..

## ముదురుతున్న వాణిజ్య యుద్ధం... అమెరికాపై 125 శాతం సుంకాలు విధించిన చైనా

- చైనాపై 145 శాతం సుంకాలు విధించిన అమెరికా
- యూఎస్ పై సుంకాలను 84 శాతం నుంచి 125 శాతానికి పెంచిన చైనా
- ట్రంప్ సుంకాలు ఏకపక్షంగా ఉన్నాయన్న జిన్ పింగ్

పెన్ పవర్ డెస్క్:అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రతరమవుతోంది. చైనాపై అమెరికా 145 శాతం సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో చైనా కూడా అదే స్థాయిలో ప్రతిస్పందిస్తూ అమెరికాపై సుంకాలను పెంచింది. యూఎస్ పై సుంకాలను 84 శాతం నుంచి 125 శాతానికి

వివరాలు 2లో..



## ఈ సైకోగాళ్లను నడిరోడ్డుపై ఉరితీసిన తప్పులేదు

- వదిన భారతి రెడ్డిపై కిరణ్ చేసిన వ్యాఖ్యల పట్ల షర్మిల ఏమన్నారంటే...!
- వైఎస్ భారతిపై ఐ-టీడీపీ కార్యకర్త కిరణ్ అనుచిత వ్యాఖ్యలు
- ఇలాంటి సైకో గాళ్లను నడిరోడ్డుపై ఉరితీయాలన్న షర్మిల
- ఇటువంటి నీచపు వ్యాఖ్యలు తీవ్రవాదంతో సమానం అని ఆగ్రహం

వివరాలు 2లో..



## ఒంటిమిట్ట సీతారామలక్ష్మణులకు బంగారు కిరీటాలు బహూకరించిన పెన్నా సిమెంట్స్ అధినేత

- ఒంటిమిట్ట రామాలయానికి విలువైన కానుకలు
- కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసిన పెన్నా ప్రతాపరెడ్డి
- స్వర్ణ కిరీటాల విలువరూ.6.60 కోట్లు



## "భారతీయులకు ఇలా జరగాల్సిందే"

### 26/11 దాడుల తర్వాత హెడ్లీతో చెప్పిన రాణా



- తహవ్వుర్ రాణా భారతదేశానికి అప్పగింత
- 2008 ముంబై దాడుల్లో రాణా పాత్రపై విచారణ
- డేవిడ్ హెడ్లీతో కలిసి కుట్ర పన్నినట్లు ఆరోపణలు
- ఎన్ఐఏ కస్టడీకి రాణా, కొనసాగనున్న విచారణ

పెన్ పవర్ డెస్క్:2008 ముంబై దాడుల సూత్రధారుల్లో ఒకడైన తహవ్వుర్ హుస్సేన్ రాణా (64)ను అమెరికా నుంచి భారత్ కు అప్పగించారు. పాకిస్థాన్ మూలాలున్న కెనడా దేశస్థుడైన రాణా, ముంబై దాడుల్లో 166 మంది మృతికి కారణమైన కుట్రలో పాలుపంచుకున్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. దాదాపు రెండు దశాబ్దాలపాటు

వివరాలు 2లో..

## ఏడాది తర్వాత రెడ్ బుక్ మడిచి ఎక్కడ పెట్టుకుంటారు?

- సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీఐడీ విచారణకు హాజరయ్యానన్న జోగి రమేశ్
- చంద్రబాబు సీటు కోసం సొంత పుత్రుడు, దత్త పుత్రుడు పోటీ పడుతున్నారని ఎద్దేవా
- అక్రమ కేసులతో తనను భయపెట్టలేరని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:తనపై అక్రమ కేసులు పెట్టి ఏదో సాధించాలనుకుంటున్నారని మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో నిరసన వ్యక్తం చేసే హక్కు కూడా తమకు లేదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ఇంటిపై దాడి చేసిన కేసులో సీఐడీ విచారణకు జోగి రమేశ్ ఈరోజు హాజరయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీఐడీ విచారణకు హాజరయ్యానని చెప్పారు.

వివరాలు 2లో..



## తమిళనాడులో బీజేపీ-అన్నాడీఎంకే పొత్తు

### ప్రకటించిన అమిత్ షా

- అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని వెల్లడి
- పళనిస్వామి సారథ్యంలో ఎన్నికలకు వెళతామన్న అమిత్ షా
- పొత్తు కోసం ఎలాంటి షరతులు, డిమాండ్లు పెట్టలేదని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:తమిళనాడులో అన్నాడీఎంకే, బీజేపీ పొత్తు ఖరారు అయింది. వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేయనున్నాయి. ఈ మేరకు కేంద్ర మంత్రి అమిత్ షా అధికారిక ప్రకటన చేశారు. పళనిస్వామి నాయకత్వంలోనే అన్నాడీఎంకే ఎన్నికలకు వెళుతుందని ఆయన స్పష్టం చేశారు. అన్నాడీఎంకే అధినేత పళనిస్వామి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైతో కలిసి చెన్నైలో అమిత్ షా విలేకరుల

వివరాలు 2లో..

## నేడు ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల

- వెల్లడించిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్
- ఉదయం 11 గంటలకు ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు విడుదల
- ఈ ఏడాది పరీక్షలకు ఇంటర్ ఫస్టియర్, సెకండ్ ఇయర్ కలిపి 10 లక్షలకుపైగా విద్యార్థులు హాజరు

వివరాలు 2లో..



## బీహార్‌లో అకాల వర్షాల బీభత్సం.. 80 మంది మృతి!

- బీహార్ రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్న అకాల వర్షాలు
- మృతుల సంఖ్యపై మంత్రి విజయ్ కుమార్ ప్రకటన
- మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున పరిహారం




పెన్ పవర్ డెస్క్:అకాల వర్షాలు బీహార్ రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఇప్పటివరకు 80 మంది మృతిచెందినట్టు ఆ రాష్ట్ర మంత్రి విజయ్ కుమార్ మండల్ శుక్రవారం తెలిపారు. అకస్మాత్తుగా వచ్చిన భారీ వర్షాలు, పిడుగుల వల్ల భారీగా ప్రాణనష్టం జరిగిందని చెప్పారు. అలాగే పంటలకు కూడా అపార నష్టం కలిగిందన్నారు. ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టిందని, బాధితులను అన్ని విధాలుగా

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఆ ముగ్గురి మౌనం... దేనికి సమాధానం

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా వైసీపీలో ఆ ముగ్గురు అన్నీ తామే అన్నట్లు వ్యవహరించారు. దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న ఆ ముగ్గురు సీనియర్లు పార్టీ అధికారంలో ఉన్నంత కాలం గట్టిగానే చక్రం తిప్పారు. రాజకీయాల్లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న ఆ దిగ్గజాలు గత ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇంటి గడప దాటకపోతుండటం చర్చనీయాంశంగా మారింది. సడన్‌గా ధర్మాన సోదరులు, తమ్మినేని సీతారాంకి అంత రాజకీయ వైరాగ్యం ఎందుకొచ్చింది?.ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయి. పార్టీలు గెలుస్తాయి, ఓడిపోతాయి. ఒకప్పుడు పరాజయం పాలైన పార్టీల నేతలు పవర్‌లోకి రావడానికి పట్టుదలతో పావులు కదిపేవారు. కానీ ప్రస్తుతం రాజకీయాలు బాగా మారిపోయాయి. రాజకీయనాయకులు అధికారంలో ఉంటే ఒకలాగా.. లేకపోతే మరోలాగా వ్యవహారిస్తున్నారు . అధికారంలో ఉన్నప్పుడు అన్నిభోగాలు అనుభవించిన నాయకులు అధికారం లేకపోయేసరికి ప్రజలకు, పార్టీ శ్రేణులకు ముఖం చాటేసి తిరుగుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో వైసీపీ నేతల పరిస్థితి అదే విధంగా తయారైంది. 2019 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాలలో తొమ్మిది నియోజకవర్గాలను వైసీపీ కైవసం చేసుకుంది. అధికారం చెలాయించిన వైసీపీలో ఎక్కడ చూసినా అన్నీ తామే అనేలా వ్యవహరించిన సిక్కోలు జిల్లా బడా నేతలు .. మొన్నటి ఎన్నికలో ఓడిపోయేసరికి ఒక్కసారిగా.. పిన్‌డ్రాప్ సైలెన్స్ మెయిన్‌టెయిన్ చేస్తున్నారు. వైసీపీ అధ్యక్షుడు జగన్ ముఖ్యమంత్రి హోదాలో జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు నియోజకవర్గంతో తేడా లేకుండా ఆ బడా నేతలే అయనకి కుడి పక్క.. ఎడమ పక్క దర్శనమిచ్చేవారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభంజనంలో వైసీపీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో తుడిచి పెట్టుకుపోయింది. అప్పటి దాకా రాజసం వెలగబెట్టిన మాజీ మంత్రులు ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణదాస్, సిదిరి అప్పలరాజులతో పాటు అప్పట్లో స్పీకర్‌గా పనిచేసిన తమ్మినేని సీతారాంలు ఒక్కాసారిగా సైలెంట్ అయిపోయారు. అసలు రాజకీయాల్లో ఉన్నారా? లేదా ? అన్నట్లు వ్యవహరిస్తున్నారు. దాంతో బలం అనుకున్నవారే బలహీనులుగా మారార%శీ%టూ సొంత పార్టీ వారే పెదవి విరుస్తున్నారు. ఆశలు పెట్టుకున్న నేతలే పార్టీకి భారంగా మారుతున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు. పార్టీ కోసం వారు పనిచేయరు ..ఇంకెవరినీ పనిచేయనీయడం లేదని తెగ ఫీల్ అయిపోతున్నారు. నాడు వైసిపి అధికారంలో ఉండగా పదవులు అనుభవించిన నేతలే , నేడు పార్టీ కష్టకాలంలో దూరంగా ఉండటం తీవ్ర విమర్శల పాలవుతోంది. శ్రీకాకుళం జిల్లా రాజకీయాలలో ఉద్దండులుగా పేరున్న ధర్మాన సోదరులు , తమ్మినేని సీతారాం.. ఈ ముగ్గురు వైసిపికి బలం. సామాజికంగా , ఆర్థికంగా బలమైన పునాదులు ఉన్న నేతలు. ఎన్నో దశాబ్దాలుగా రాజకీయాలు నెరుపుతూ వస్తున్నారు. ఎన్నో ఆటుపోట్లు చవి చూసారు. ఐతే 2024 సార్వత్రిక ఎన్నికల తరువాత మాత్రం ఈ ముగ్గురు నేతలు వైసీపీని పట్టించుకోవడమే మానేశారంట. మరీ ముఖ్యంగా మాజీ మంత్రి ధర్మాన ప్రసాధరావు అసలు రాజకీయాలకే దూరంగా ఉంటున్నారు. కనీసం పార్టీ లీడర్స్‌కు కూడా అందుబాటులో ఉండటం లేదంట . ధర్మాన ప్రసాధరావు తిరిగి పొలిటికల్ గా యాక్టివ్ అవుతారో లేదో కూడా తెలియదు అంటున్నారు ఆయన అనుచరులు . తన మనసులో ఏం ఉందో బయటకు చెప్పడం లేదంట ధర్మాన ప్రసాదరావు. గత ప్రభుత్వంలో కీలక రెవెన్యూ శాఖ ను నిర్వహించారు. ఎన్నికల సమయంలో నిర్వేదంతో మాటాడిన ధర్మాన , రాజకీయాలలో కొనసాగాలని లేదని వైరాగ్యం ప్రదర్శించారు. దానికి తగ్గట్లే కూటమి ప్రభుత్వం వచ్చాక పల్లెత్తు మాటాడటం లేదు. మరో వైపు మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం సైతం పొలిటికల్ మీటింగ్స్ కు , కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. కోద్ది రోజుల క్రింతం మీడియా ముందుకు వచ్చిన తమ్మినేని కుటుంబంలో ఆరోగ్యపరమైన ఇష్యూల కారణంగా దూరంగా ఉంటున్నానని తెలిపారు. దీంతో కొంత క్లారిటీ ఇచ్చినట్లు అయినా , ఆయన ప్రాతినిధ్యం వహించిన ఆమదాలవలస నియెజకవర్గం వైసీపీ ఇంచార్జ్ పదవి చింతాడ రవికుమార్ కు కట్టబెట్టడంతో తమ్మినేని అధిష్టానం పెద్దలపై కినుక వహించారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. మరో కీలకనేత వైసిపి ఆవిర్భావం నుంచీ పార్టీలో ఉంటూ అధినేత జగన్ కు నమ్మిన బంటుగా పేరుపడ్డ ధర్మాన కృష్ణదాస్ . వైసీపీ అధికారంలో ఉండగా డిప్యూటి సిఎంగా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం ఆయన్ని జగన్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించారు. అయితే వైసిపి అధినాయకత్వం పిలుపునిచ్చే కార్యక్రమాలను ఏదో చేసాం అంటే చేసాం అన్నట్లు ధర్మాన కృష్ణదాస తూతూ మంత్రంగా కానిచ్చేస్తున్నారంట. జిల్లా కేంద్రంలో పార్టీకి కనీసం నిలువ నీడలేదంట. గతంలో రెండు మూడు చోట్ల ఆఫీసులు నిర్వహించిన వైసిపికి ఇప్పుడు శ్రీకాకుళంలో కార్యాలయమే లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వం ఏర్పాడ్డాక వైసీపీ మార్క్ కార్యక్రమం ఒక్కటంటే ఒక్కటి కూడ నిర్వహించలేదంట జిల్లాలో . వైసిసి కార్యకర్తలపై దాడులు జరుగుతున్నా పట్టించుకునే నాధుడు లేడంటూ ఆవేదన చెందుతున్నారు ద్వితీయ శ్రేణి నేతలు. ధర్మాన కృష్ణదాస్ పార్టీకి లాయల్ అంటూ మాటాడటం మినహా , పార్టీ బలోపేతానికి చేసింది శూన్యం అంటున్నారు సొంతపార్టీ నేతలు. ఇలా ఈ ముగ్గురు కీలక నేతలు గడప దాటకపోవడంతో క్యాడర్ నిరుత్సాహానికి గురౌతున్నారటఅధికారంలో ఉన్నప్పుడు అంతా తామే అన్నట్లు వ్యవహరించిన ఈ సీనియర్ నేతలు , నేడు పార్టీ ఇబ్బందులలో ఉండగా సైలెంట్ మోడ్‌లోకి వెళ్లడం ఏంటని కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వయోభారం, ఆరోగ్య సమస్యలతో రాజకీయాలు వద్దనుకుంటే రిటైర్‌మెంట్ ప్రకటించాలని.. అప్పుడు పార్టీకి కొత్త నాయకత్వం దొరుకుతుందని క్యాడర్ అభిప్రాయపడుతోంది. అంతే కాని ఏదీ చెప్పకుండా, సైలెంట్‌గా ఉండిపోతే తమ పరిస్థితి ఏంటని కార్యకర్తలు మండిపడుతున్నారు.

# అంగరంగ వైభవంగా స్వామివారి తెప్పోత్సవం

- మొదటి పేజీ తరువాయి

అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవం తొలగించడానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తారు. సాయంత్రం ప్రధాన హోమములు, దిగ్ దేవతా బలిహారణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాదాలు భక్తులకు అందించారు. గౌతమీ గోదావరి నదీ పై స్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి శ్రీ చందన వెంకటేశ్వర స్వామి గౌతమి గోదావరి నదిపై విహరిస్తూ భక్తులను ఆశీర్వచనాలు అందించారు. స్వామి వారి తెప్పోత్సవంలో కొత్తపేట ఆర్డీవో శ్రీకర్ దంపతులు, ఆత్రేయపురం మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు ( గబ్బర్ సింగ్) వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కరుటూరి నరసింహారావు దంపతులు దివ్య హారతి సమర్పించారు. స్వామివారి తెప్పోత్సవాని తిలకించడానికి వచ్చిన భక్తులు భక్తితో స్వామివారి తెప్పోత్సవానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాటు చేసినట్లు ఆలయ ఉపకమిషనర్ నల్ల సూర్యచక్రధర రావు, తెలిపారు. ఆత్రేయపురం ఎస్సై ఎస్. రాము తన సిబ్బందితో ఆలయ పరిసర ప్రాంతాలలో రక్షణ వలయం ఏర్పాటు చేశారు.



# నేడు ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల

**పెన్ పవర్ డెస్క్:** ఏపీ ఇంటర్మీడియట్ ఫలితాలు శనివారం నాడు (ఏప్రిల్ 12న) విడుదల చేస్తున్నట్లు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఉయదం 11 గంటలకు ఫలితాలను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఒకేసారి ఫస్టియర్, సెకండ్ ఇయర్ ఫలితాలు రిలీజ్ చేస్తామన్నారు. ఫలితాల కోసం ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ https://resultsbie.ap.gov.inతో పాటు మన మిత్ర నంబర్ 9552300009కు హాయ్ అని సందేశం పంపి తెలుసుకోవచ్చని

మంత్రి అన్నారు. కాగా, ఈ ఏడాది ప్రథమ, ద్వితీయ సంవత్సరం కలిపి దాదాపు 10 లక్షలకుపైగా విద్యార్థులు పరీక్షలకు హాజరైన విషయం తెలిసిందే. వీరంతా ఎప్పుడెప్పుడాని ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు.

# "భారతీయులకు ఇలా జరగాల్సిందే"

- మొదటి పేజీ తరువాయి

సాగిన న్యాయ పోరాటం తర్వాత రాణా భారత్‌కు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. పాకిస్తాన్ ఆర్మీలో వైద్య అధికారిగా పనిచేసిన రాణా, ఆ తర్వాత ఇమ్మిగ్రేషన్ కన్సల్టెంట్‌గా మారాడు. బాల్య స్నేహితుడు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీకి సహాయం చేయడం ద్వారా ముంబై దాడులకు రాణా సహకరించాడని ఆరోపణలు ఉన్నాయి. దాడుల అనంతరం, రాణా " భారతీయులు దీనికి అర్హులే... వారికి ఇలా జరగాల్సిందే" అని హెడ్లీతో చెప్పాడని, అంతేకాకుండా దాడిలో మరణించిన లష్కరే తోయిబా ఉగ్రవాదులను పాకిస్తాన్ అత్యున్నత సైనిక పురస్కారమైన నిషాన్-ఏ-హైదర్‌తో సత్కరించాలని రాణా కొనియాడాడని యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సంభాషణలు రాణా-హెడ్లీ మధ్య జరిగినట్లు గుర్తించారు.

నిందితుడు డేవిడ్ హెడ్లీకి రాణా సహకరించాడని అభియోగాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాణా అప్పగింత... 26/11 బాధితులకు న్యాయం చేకూర్చే దిశగా ఒక ముందడుగు అని పలువురు అభిప్రాయపడుతున్నారు. రాణా గురువారం నాడు ప్రత్యేక విమానంలో ఢిల్లీకి చేరుకున్నాడు. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ), యూఎస్ మార్షల్స్ సర్వీస్ అధికారులు అతన్ని లాస్ ఏంజిల్స్ నుంచి ఢిల్లీకి తీసుకువచ్చారు. రాణా రాకతో, ఎన్ఐఏ అధికారులు అతన్ని అరెస్టు చేసి ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు.

విచారణ కోసం రాణాను 18 రోజుల కస్టడీకి కోర్టు అనుమతించింది. లష్కరే తోయిబా, హర్కత్-ఉల్-జిహాదీ ఇస్లామీ (హుజీ) ఉగ్రవాద సంస్థలతో రాణా కుమ్మక్కై ముంబైలో దాడులకు పాల్పడ్డాడని ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడుల్లో 166 మంది మరణించగా, 238 మందికి పైగా గాయపడ్డారు. లష్కరే, హుజీ సంస్థలను భారత ప్రభుత్వం ఉగ్రవాద సంస్థలుగా ప్రకటించింది. తహవ్వుర్ అప్పగింతపై హోం మంత్రి అమిత్ షా స్పందిస్తూ ఇది 26/11 దాడుల బాధితులకు న్యాయం చేకూర్చే దిశగా ఒక పెద్ద ముందడుగు అని అభివర్ణించారు. భారతదేశానికి ఇజ్రాయెల్ మాజీ రాయబారి మార్క్ సోఫర్ భారత ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను ప్రశంసించారు. రాణా విచారణలో ముంబై దాడుల వెనుక ఉన్న కుట్రలను వెలికితీయవచ్చని, ఇంకా ఎవరెవరికి సంబంధం ఉందో తెలుసుకోవచ్చని ఎన్ఐఏ భావిస్తోంది.

# బీహార్‌లో అకాల వర్షాల బీభత్సం.. 80 మంది మృతి!

- మొదటి పేజీ తరువాయి

ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నామని తెలిపారు. సీఎం నితీశ్ కుమార్ కూడా భారీ వర్షాల కారణంగా ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల పట్ల విచారం వ్యక్తం చేశారు. అటు రాష్ట్రీయ జనతాదళ్ నాయకుడు, ప్రతిపక్షనేత తేజస్వి యాదవ్ రాష్ట్రంలో అకాల వర్షాలు సృష్టిస్తున్న బీభత్సంపై 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సరైన పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. భారీ మొత్తంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగడం తీవ్రంగా బాధించిందని తేజస్వి యాదవ్ పేర్కొన్నారు. ఆకస్మిక వర్షాల

కారణంగా గోదుమ రైతులు తీవ్రంగా నష్టపోయారని, గోదాములలో దాచిన పంట కూడా నాశనమైందన్నారు. బాధిత రైతులకు ప్రభుత్వం తగిన పరిహారం ఇవ్వాలని, వారిని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# ఏడాది తర్వాత రెడ్ బుక్ మడిచి ఎక్కడ పెట్టుకుంటారు?

- మొదటి పేజీ తరువాయి

ప్రస్తుత అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గతంలో తమ పార్టీ అధ్యక్షుడు జగన్ ను ఉద్దేశించి సభ్య సమాజం తలదించుకునేలా వ్యాఖ్యానించారని... ఆ వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ చంద్రబాబు ఇంటి వద్దకు వెళ్లి నిరసన చేపట్టామని... అప్పుడు తనపైనే టీడీపీ శ్రేణులు దాడి చేశాయని, తన కార్లను ధ్వంసం చేశారని తెలిపారు. అక్రమ కేసులతో తనను భయపెట్టలేరని అన్నారు. సీఐడీ అధికారులు ఎప్పుడు విచారణకు రమ్మన్నా హాజరవుతానని చెప్పారు.

ఎన్నాళ్లు రెడ్ బుక్ పట్టుకుని తిరుగుతారని జోగి ప్రశ్నించారు. ఏడాది తర్వాత రెడ్ బుక్ మడిచి ఎక్కడ పెట్టుకుంటారని అన్నారు. ఎల్లకాలం మీరే అధికారంలో ఉండరనే విషయం గుర్తు పెట్టుకోవాలని చెప్పారు. మంచి పాలన ఇస్తే ప్రజలు జై కొడతారని అన్నారు. ఇటీవల ఒక సర్వే వచ్చిందని... ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే కూటమిలోని 75 మందికి డిపాజిట్లు గల్లంతవుతాయని చెప్పారు. కడుపునిండా అన్నం పెట్టిన జగనన్నను వదిలి... పలావు పెడతానని చెప్పిన చంద్రబాబును నమ్మి ఓటేశామని 70 శాతం మంది ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. చంద్రబాబు కుర్చీ కోసం సొంత పుత్రుడు, దత్త పుత్రుడు పోటీ పడుతున్నారని చెప్పారు.

# చేబ్రోలు కిరణ్ ను నారా లోకేశ్ పోషిస్తున్నారు

**పెన్ పవర్ డెస్క్:** మాజీ ముఖ్యమంత్రి జగన్ భార్య భారతిపై దారుణ వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ ను మంత్రి నారా లోకేశ్ పోషిస్తున్నారని మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు అన్నారు. వైసీపీ నేతలపై సుదీర్ఘ కాలంగా కిరణ్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. పోలీసుల అదుపులో ఉన్న మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ను కలిసేందుకు నల్లపాడు పీఎస్ కు అంబటి వచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మాధవ్ ను గత రాత్రి పోలీసులు ఎలా ట్రీట్ చేశారో తెలుసుకునేందుకు వచ్చానని అంబటి తెలిపారు. నల్లపాడు పీఎస్ నుంచి నగరపాలెం పీఎస్ కు మాధవ్ ను తరలిస్తామని పోలీసులు చెప్పారని వెల్లడించారు. కోర్టు ముందు ప్రవేశపెట్టే సమయంలో ఆయనను కలిసేందుకు అవకాశం కల్పిస్తామని చెప్పారని తెలిపారు.

# ముదురుతున్న వాణిజ్య యుద్ధం... అమెరికాపై 125 శాతం సుంకాలు విధించిన చైనా

- మొదటి పేజీ తరువాయి

పెంచుతున్నట్టు చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. తమ ప్రయోజనాలను అమెరికా అణచివేస్తుంటే... తాము చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించింది. తాము కూడా చివరి వరకు పోరాడతామని తెలిపింది. మరోవైపు చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ మాట్లాడుతూ... అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు ఏకపక్షంగా ఉన్నాయని విమర్శించారు. ఎవరు ఎన్ని చేసినా తాము భయపడబోమని చెప్పారు. అమెరికాను ప్రతిఘటించడానికి యూరోపియన్ యూనియన్ తమతో కలిసి రావాలని అన్నారు. ప్రపంచ దేశాలకు వ్యతిరేకంగా వెళితే అమెరికా ఒంటరిగా మిగులుతుందని చెప్పారు. ఈ వాణిజ్య యుద్ధంలో చివరకు ఎవరూ గెలవరని అన్నారు.

అమెరికా విధించిన 145 శాతం సుంకాలు బెదిరింపులతో కూడినవని జిన్ పింగ్ విమర్శించారు. చైనా, యూరప్ తమ అంతర్జాతీయ బాధ్యతలను నిర్వహించాల్సి ఉందని చెప్పారు. అమెరికా ఏకపక్ష బెదిరింపులను కలసికట్టుగా ఎదుర్కోవాలని సూచించారు.

# వచ్చే వారం నుంచి రూపాయి ఖర్చు లేకుండా పట్టా రిజిస్ట్రేషన్

- మొదటి పేజీ తరువాయి

రెండేళ్లలో ఇంటి పట్టా అమ్ముకునే హక్కు

వచ్చే వారం నుంచి ఇంటి పట్టాను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఒక్క రూపాయి ఖర్చుపెట్టకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రెండేళ్లలో పట్టాను అమ్ముకునే హక్కు కూడా మీకు వస్తుంది. దయచేసి ఎవరూ అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నా. మన ప్రాంతం అద్భుతంగా అభివృద్ధి చెందుతుంది. అన్ని రంగాల్లో మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతాం. ఇందుకు మీ అందరి సహకారం కావాలి. మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా. మీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తా.

**రెండో కేబినెట్ లో మీటింగ్ లోనే అది క్లియర్**

మంగళగిరి ప్రజల దశాబ్దాల కల వంద పడకల ఆసుపత్రి. రెండో కేబినెట్ మీటింగ్ లోనే ఇది క్లియర్ అయింది. ఈ నెల 13వ తేదీన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుంది. ఏడాదిలోగా పూర్తి చేస్తాం. భూగర్భ డ్రైనేజీ, భూగర్భ వాటర్ పైప్ లైన్, భూగర్భ గ్యాస్, భూగర్భ కరెంట్ అందిస్తాం. లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని కూడా అభివృద్ధి చేస్తాం. పార్క్ లు, చెరువులు అభివృద్ధి చేస్తాం. పిల్లలు ఆడుకునేందుకు క్రికెట్ టర్ఫ్ లు, బాస్కెట్ బాల్ కోర్టులు ఏర్పాటు చేస్తాం... అని లోకేశ్ వివరించారు.

# నితీశ్ మరికొన్ని రోజులు మాత్రమే సీఎంగా ఉంటారు

- మొదటి పేజీ తరువాయి

మాత్రమే సీఎంగా ఉంటారని అన్నారు. నితీశ్ ను బీజేపీ మరోసారి సీఎంగా అంగీకరించదని చెప్పారు. ఆర్జేడీ, కాంగ్రెస్ లతో కలిసిన ఇండియా కూటమి తరపున గెలిచినా నితీశ్ సీఎం అయ్యే అవకాశం లేదని అన్నారు. నితీశ్ మరో 5 నెలలు మాత్రమే సీఎంగా ఉంటారని చెప్పారు. ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీతో కలిసి నితీశ్ కుమార్ కు చెందిన ఆర్జేడీ పోటీ చేసింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేసినా... సీఎం పదవిని బీజేపీ వదులుకునేందుకు సిద్ధంగా లేదని చెపుతున్నారు. మరోవైపు వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోతున్నట్టు ప్రశాంత్ కిశోర్ తెలిపారు. రఘోపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేయబోతున్నట్టు వెల్లడించారు.

# తమిళనాడులో బీజేపీ-అన్నాడీఎంకే పొత్తు

- మొదటి పేజీ తరువాయి

సమావేశం నిర్వహించారు. 1998లో అప్పటి ముఖ్యమంత్రి జయలలిత నేతృత్వంలో బీజేపీ, అన్నాడీఎంకే కూటమిగా ఏర్పడి లోక్‌సభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన విషయాన్నిఆయన గుర్తు చేశారు. ఈ పొత్తు కోసం అన్నాడీఎంకే ఎలాంటి షరతులు, డిమాండ్లు పెట్టలేదని అమిత్ షా తెలిపారు. అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో బీజేపీ జోక్యం చేసుకోదని స్పష్టం చేశారు. ఈ పొత్తు రెండు పార్టీలకు లాభదాయకమని ఆయన అభిప్రాయపడ్డారు. సీట్ల కేటాయింపు వంటి అంశాలను త్వరలో నిర్ణయిస్తామని వెల్లడించారు. స్టాలిన్ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైందని, ప్రజల దృష్టిని మరల్చేందుకు సనాతన ధర్మం, త్రిభాషా విధానం వంటి అంశాలను తెరపైకి తెస్తోందని అమిత్ షా విమర్శించారు.

# ఈ సైకోగాళ్లను నడిరోడ్డుపై ఉరితీసిన తప్పులేదు

**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ అధినేత జగన్ అర్ధాంగి వైఎస్ భారతి రెడ్డిపై ఐ-టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ చేసిన అసభ్యకర వ్యాఖ్యల పట్ల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల స్పందించారు. భారతి రెడ్డిపై సోషల్ మీడియా వేదికగా చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఇలాంటి నీచపు వ్యాఖ్యలు తీవ్రవాదంతో సమానం... ఈ సైకో గాళ్లను నడిరోడ్డుపై ఉరి తీసినా తప్పులేదు అంటూ నిప్పులు చెరిగారు. తప్పుడు కూతలు కూసిన వెధవలను, రేటింగ్స్ కోసం ప్రోత్సహించే యూట్యూబ్ చానళ్లపై కఠిన చర్యలు ఉండాల్సిందేనని షర్మిల స్పష్టం చేశారు. "కూటమి ప్రభుత్వాన్ని సాటి మహిళగా డిమాండ్ చేస్తున్నాను. సమాజం ఇలాంటి మకిలి చేష్టలను హర్షించదు. ఏ పార్టీకి చెందిన వాళ్లయినా, వాళ్లు ఎంతటి వాళ్లయినా శిక్ష పడాల్సిందే. వ్యక్తిత్వ హననానికి పాల్పడే నీచపు వ్యవస్థ ఒక్క మన రాష్ట్రంలోనే ఉంది. ఈ విష సంస్కృతికి బీజం వేసింది వైసీపీ, టీడీపీలే. సోషల్ మీడియా వేదికగా అసభ్యకర పోస్టులు పెట్టే సైతాన్ సైన్యానికి రెండు పార్టీలే ఆదర్శం. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఉచ్చం, నీచం, మానం, మర్యాద లేకుండా ప్రవర్తించారు. రక్త సంబంధాన్ని మరిచారు... రాజకీయ కక్షతో కుటుంబాలను రోడ్డు మీదికి లాగారు... మనిషి పుట్టుకను అనుమానించి రాక్షసానందం పొందారు... అన్యం పున్యం ఎరుగని పసిపిల్లలను సైతం లాగారు... అక్రమ సంబంధాలు అంటగట్టారు.

మీరు పెంచి పోషించిన కాలకేయులే ఇప్పుడు వ్యవస్థను భ్రష్టుపట్టించారు. ఈ దారుణ సంస్కృతిని వెలివేయడానికి అన్ని పార్టీలు ముందుకు రావాలి" అని షర్మిల పేర్కొన్నారు.

# ఒంటిమిట్టలో శ్రీ సీతారామ లక్ష్మణులకు స్వర్ణ కిరీటాలు





**ఒంటిమిట్ట పెన్ పవర్ ఏప్రిల్ 11 :** ఒంటిమిట్టలో శ్రీ సీతారామ లక్ష్మణులకు రూ. 6.60 కోట్ల విలువైన వజ్రాలు పొదిగిన స్వర్ణ కిరీటాలు పెన్నా సిమెంట్స్ అధినేత పి.ప్రతాప్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు విరాళంగా అందించారు. నూతనంగా 7 కేజీల బంగారంతో తయారు చేసిన 3 స్వర్ణ కిరీటాలను ఆలయంలో టీటీడీ చైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు, ఈవో శ్రీ జె. శ్యామలరావులకు దాత అందించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి, కిరీటాలను సీతారామ లక్ష్మణులకు అలంకరించారు.

# పెన్ పవర్

## వై.ఎస్.ఆర్. కడప

## అన్నమయ్య జిల్లా





# వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

## పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సీఎం

**వైయస్ఆర్ జిల్లా, పెన్ పవర్ ఏప్రిల్ 11 :** ఒంటిమిట్ట శ్రీ సీతారాముల కల్యాణ వేడుక సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి నారా భువనేశ్వరితో కలసి సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంప్రదాయ పంచెకట్టులో ఆలయ ప్రవేశం చేశారు.

శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏకశిలా నగరి కోదండరామ స్వామి వారిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీ సమేతంగా దర్శనం చేసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులకు వేద పండితులు, అర్చకులు,టిటిడి దేవస్థాన సిబ్బంది, అధికారులు ఆలయ సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. వేద పండితులు ఒంటిమిట్ట కోదండ స్వామి ఆలయ ప్రసిద్ధి గురించి ముఖ్యమంత్రికి వివరించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం రంగ మండపంలో ముఖ్యమంత్రి దంపతులకు తరువాయి 4లో..

## 13 నుంచి 16 వరకు

# శ్రీశ్రీశ్రీ స్తంభాలగిరి ఈశ్వరయ్య స్వామి తిరుణాళ్లు



**తిరుపతి జిల్లా/డక్కిలి/పెన్ పవర్ ఏప్రిల్ 11 :** తిరుపతి జిల్లా డక్కిలి మండలం దేవుని వెల్లంపల్లి గ్రామంలో వెలసివున్న శ్రీశ్రీశ్రీ స్తంభాలగిరి ఈశ్వరయ్య స్వామి తిరునాల మహోత్సవం సందర్భంగా అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేంకటగిరి శాసనసభ్యులు కురుకొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13 నుండి 16 వరకు జరుగు తిరునాళ్ళ మహోత్సవానికి దాదాపు లక్ష మంది భక్తులు పైగా వచ్చే అవకాశం ఉన్నందున భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారుల దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా సీనియర్ నాయకులు & మాజీ జెడ్పిటిసి ఏలేశ్వరం రామచంద్ర నాయుడు, తెదేపా మండల అధ్యక్షుడు పాలెం రెడ్డి కోటేశ్వర్ రెడ్డి, సిఐ ఏవి రమణ, తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి, పప్పు చంద్రమోహన్ రెడ్డి, ఎంపీపీ గోను రాజశేఖర్, దేవుని ఎల్లంపల్లి శ్రీహరి నాయుడు, మండల ఉపాధ్యక్షుడు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, మరియు డివిజన్ పరిధి అధికారులు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మా జ్యోతి బా పూలేకి ఘన నివాళులు



**అనంతపురం పెన్ పవర్ ఏప్రిల్ 11 :** మహాత్మా జ్యోతి బాపూలే 199వ జయంతి వేడుకల సందర్భంగా శుక్రవారం అనంతపురం జిల్లా పరిషత్ ఆవరణంలో ఉన్న మహాత్మా జ్యోతి బాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన గౌరవ రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ,జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మడకశిర ఎమ్మెల్యే యంయస్.రాజు, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తదితరులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీఓ కేశవ నాయుడు, జిల్లా పరిషత్ సీఈవో రామచంద్ర రెడ్డి, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యువో రామాంజనేయులు, బిసి కార్పొరేషన్ డిడి సుబ్రమణ్యం, ప్రజా ప్రతినిధులు, వెనుకబడిన తరగతుల నాయకులు, కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం

# జీవితాన్ని ధారపోసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే

**- అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ**

**మహాత్మ జ్యోతిబా పూలే బాటలో మనమందరం పయనించాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**





**అనంతపురం, పెన్ పవర్ ఏప్రిల్ 11 :** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడలే స్ఫూర్తిగా పయనించాలని అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్‌లో మహాత్మ జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, డిఆర్ఓ ఏ.మలోల అధికారులు, వివిధ బిసి సంఘ నాయకులు, ప్రతినిధులు జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల, పుష్పాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. మహిళలు చదువుకుంటే వారి కుటుంబం తరువాయి 4లో..

# రైతు సహకార సంఘాలను పటిష్టం చేసి సేవ చేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం, పెన్ పవర్ ఏప్రిల్ 11 :** సహకార సంఘాలను మరింత పటిష్టం చేసి రైతులకు సేవ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్అధికారులను ఆదేశించారు. 108 ప్రాథమిక సహకార సంఘముల కంప్యూటరీకరణ పూర్తి చేసుకొని రాష్ట్రములో రెండవ స్థానములో వున్నందున శుక్రవారం కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి మరియు జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ లను జిల్లా సహకార శాఖ అధికారిణి, శ్రీమతి అరుణ కుమారి, సహకార బ్యాంక్ సీఈఓ శ్రీమతి సురేఖ రాణి కలిసి వారి సహకారమునకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్లతో కేక ను కట్ చేయించి వారికి మొక్కలను అందించి వారిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విజన్ డాక్యుమెంట్ లోసూచించిన విధంగా 'సహకారం ద్వారా సమృద్ధి' స్ఫూర్తిగా సహకార సంఘాలను బలోపేతం చేయాలన్నారు. కంప్యూటరీకరించిన వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో మాన్యువల్ విధానం లో లావాదేవీలు నిర్వహించరాదని కేవలం ఆన్లైన్ ద్వారా మాత్రమే నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎల్‌సిఓ ప్రభాకర్ రెడ్డి, డిపీడీఎం తేజస్విని ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం



**కుప్పం/ పెన్ పవర్/ఏప్రిల్ 11 :** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఓ వరం లాంటిదని ప్రభుత్వ విప్ , కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు.శుక్రవారం కుప్పం మండల పరిధిలోని చెక్కునాథం పంచాయతీ కనుమ పచార్లపల్లి గ్రామానికి చెందిన పుష్ప రాజ్ కుమారుడు కుమరేష్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.1 లక్ష చెక్కును శుక్రవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కుప్పం బైపాస్ రోడ్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుప్పం రూరల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు చెక్కు నత్తం మణి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# మాతృ, శిశు మరణాలు నివారించాలి

**డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి**




**అనంతపురం, పెన్ పవర్ ఏప్రిల్ 11 :** నగరంలోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.ఈబి.దేవి అధ్యక్షతన మార్చి మాసంలో జిల్లాలో 15 శిశు మరణాలు, ఒక మాతృ మరణం జరగగా, మరణాలు జరగడానికి గల కారణాలను ఆ ప్రాంత డాక్టర్స్ మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి మాట్లాడుతూ మాతృ మరణాలు శిశుమరణాలు నివారించాలని, ముఖ్యంగా శిశు మరణంకానీ, మాతృ మరణంకానీ జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనాయి, మరణానికి గల కారణాలు తెలుసుకొని మరోసారి అలాంటి కారణంతో మరణం జరగకుండా డాక్టర్స్, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాత కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు వారు, గర్భిణీ స్త్రీలకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి రక్త హీనతతో బాధ పడకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారాలలోపు రిజిస్ట్రార్ చేసుకొని ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు, వైద్యసేవలు అందించాలని కోరారు. ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని, ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీలపట్ల జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. రక్త హీనత వున్నా, గుండె సంబంధిత సమస్యలు వున్నా, తక్కువ ఎత్తు, తల్లి గర్భంలో ఉమ్మనీరు తక్కువ వున్నా, బిడ్డ పెరుగుదల లేకపోయినా, హైరిస్క్ గర్భవతులను గుర్తించి వారికీ ప్రత్యేక వైద్యసేవలు అందించాలని కోరారు. ఆశాడే రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్ వైద్య సిబ్బందికి, గర్భిణీ స్త్రీలకు, తల్లి మరియు బిడ్డకు సంబంధించిన ఆరోగ్యంపై అవగాహన కల్పించాలన్నారు. శిశు మరణాల విషయంలో కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలన్నా ఏ శిశువు ఐన నెలలు నిండక పుట్టిన, లేదా తక్కువ బరువుతో పుట్టినా, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్న, యన్ఆర్సిలో చేర్పించి పిల్లల ఆరోగ్యం కాపాడాలన్నారు. మాల్ న్యూట్రిషన్ వల్ల ఏ శిశువు మరణించకూడదన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు గంటలోపు తల్లిపాలు తాగించాలన్నారు. బుడ్డి పాలు తాగించడం మంచిది కాదన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.యుగంధర్, డా.శ్రీనివాసులు, డా.అరుణలత, డా.బాబ్ జాన్, యంపిహెచ్ఈఓ లక్ష్మన్న, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాను బాల కార్మికులు లేని ఆదర్శవంతమైన జిల్లాగా మార్చాలి

**- సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం, పెన్ పవర్ ఏప్రిల్ 11 :** అనంతపురము జిల్లాను బాల కార్మికులు లేని ఆదర్శవంతమైన జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ్ శర్మతో కలిసి అసంఘటిత రంగ కార్మికులను ఈ-శ్రమ్ పోర్టల్ నందు నమోదు చేయుట, భవన మరియు ఇతర నిర్మాణ కార్యకర్తల సంక్షేమ సెస్ చట్టం,1996 ప్రకారం సెస్ వసూలు చేయడం, బాల కార్మికుల నిషేధం మరియు వారి యొక్క సంక్షేమం,పునరావాసంనకు సంబంధించి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఈ-శ్రమ్ పోర్టల్ ద్వారా జిల్లాలో ఉన్న అర్హత కలిగిన అసంఘటిత రంగ కార్మికులనుఈ-శ్రమ్ పోర్టల్ నందు లబ్ధిదారులుగా నమోదు చేయుటకు అన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. తద్వారా రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ప్రయోజనాలను వారికి అందించేందుకు వీలుంటుందన్నారు. ముఖ్యంగా డ్వామా, డిఆర్‌డిఏ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లాలోని ఎంపీడీవోలు అందరూ అసంఘటిత రంగ కార్మికులను 100% నమోదు చేయించేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఎన్ఆర్ఈజీఎస్ వర్కర్లు, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఉన్న స్వయం సహాయక బృందాల లబ్ధిదారులు అందరిని కూడా నమోదు చేయాల్సిందిగా ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం వర్కర్లను, ఆశా వర్కర్లను, అంగన్వాడీ వర్కర్లను కూడా ఈ పోర్టల్ నందు నమోదు చేయించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.

వీరే కాకుండా ఇతర వృత్తులలో ఉన్న వారిని కూడా ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేయాల్సిందిగా కార్మిక శాఖను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. భవన నిర్మాణ కార్మికుల సెస్ వసూలుకు సంబంధించి అన్ని ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, మున్సిపాలిటీలు, ప్లాన్ అప్రూవల్ అథారిటీలందరూ ప్రతినిర్మాణంపై మొత్తం వ్యయంలో ఒక శాతం సెస్ వసూలు చేసి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు జమ చేయాల్సిందిగా ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ శాఖలు మరియు స్థానిక సంస్థలు ఒక వారం రోజుల లోపే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సెస్ వివరాలను కార్మిక శాఖకు అందజేయాల్సిందిగా సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలు మరియు స్థానిక సంస్థలు తాము చేసే ప్రతి పని యొక్క వివరాలను మరియు సెస్ వసూలుకు చెందిన వివరాలను అనుబంధం 3 మరియు 4 నందు పొందుపరచి కార్మిక శాఖకు అందజేయాలన్నారు. ప్లాన్ అప్రూవల్ అథారిటీలు వారి వివరాలను అనెక్సర్ 5 నందు ఇవ్వాలన్నారు. సెస్ చెల్లింపులు చేయడం వలన నిర్మాణరంగం మరియు అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికుల ప్రయోజనాలకు ఆ డబ్బులు గరిష్టంగా ఉపయోగపడే అవకాశం ఉందని అంతేకాకుండా వారి సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలకు సైతం వాటిని ఉపయోగించవచ్చునన్నారు. నిబంధనలు పాటించని మరియు వివరాలను సకాలంలో అందించని శాఖలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. బాల కార్మికుల నిషేధానికి సంబంధించి జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ, ప్రతి బాల కార్మికుని యొక్క ప్రొఫైల్ మరియు ట్రాక్ రికార్డులను మెయింటైన్ చేయాలని వారికి సంపూర్ణమైన పునరావాసాన్ని కల్పించాలని ఆదేశించారు. అలాగే ప్రాసిక్యూషన్, మినిమం వేజెస్ పైన, బాల కార్మికుల పై చర్యల నివేదికను సమర్పించాలని కార్మిక శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ప్రతి బాల కార్మికునికి సంపూర్ణమైన పునరావాసాన్ని కల్పించాలని, తిరిగి పని ప్రదేశంలోకి వెళ్ళనీయకుండా కావలసిన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట ప్రకారం కోర్టుల ద్వారా కేసెస్ ఫైల్ చేసి ఆయా కేసుల వివరాలను పొందుపరచాలని కార్మిక శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాను బాల కార్మికులు లేని ఆదర్శవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలని ఇందుకు అధికారులందరూ సహకరించి బాగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ జి లక్ష్మీ నర్సయ్య, అనంతపురం సహాయ కార్మిక అధికారులు రాధా రమాదేవి, సుజాత తాడిపత్రి సహాయ కార్మిక అధికారి ప్రతాప్ నాయుడు, జెడ్పి సీఈవో రామచంద్రా రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబీదేవి, వ్యవసాయ శాఖ జెడి ఉమా మహేశ్వరమ్మ, డీఈఓ ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, చేనేత శాఖ ఏడి శ్రీనివాసరెడ్డి, డ్వామా, డిఆర్‌డిఏ, మెప్మా, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేతపై ఇద్దరు వైసీపీ కార్యకర్తల దాడి!





**పలమనేరు పెన్ పవర్ ఏప్రిల్ 11 :** పలమనేరు రూరల్ మండలం కొలమాసన పల్లి పంచాయతీకి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకుడు సెల్వ రాజుపై అదే గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు కుమార్, లోకనాథంలు బండరాయితో మోది తీవ్రంగా గాయపరిచినట్లు బాధితుడు తెలిపాడు.శుక్రవారం ఈమేరకు బాధితుని కథనం మేరకు..డ్వాక్రా చీటి విషయంలో సభ్యులతో మాట్లాడుతుండగా పథకం ప్రకారం లోకనాథం,కుమార్ లు వెనక నుండి బండరాయితో తలపై బలంగా మోది హత్య చేయడానికి ప్రయత్నించారని తెలిపాడు.గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వాళ్ళు వచ్చే సరికి ఇద్దరూ పారిపోయారు. స్థానికుల సహాయంతో హుటాహుటిన పలమనేరు ఏరియా ఆసుపత్రిలో చేరినట్లు ఆయన తెలిపారు.ఈ విషయంపై పలమనేరు పోలీసులకు పిర్యాదు కూడా చేసినట్లు బాధితుడు తెలిపాడు.భాదితుని పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిసింది.

## పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధుల నుండి రక్షణ

### జిల్లా మలేరియా అధికారి ఓబులు



**అనంతపురం, పెన్ పవర్ ఏప్రిల్ 11 :** అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని మరువకొమ్మ కాలనీలో జిల్లా మలేరియా నివారణ అధికారి ఓబులు సహాయ మలేరియా అధికారితో కలిసి ఫ్రైడే డ్రై, డే డే కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఇంటి పరిసరాలలో మంచినీటిని నిలువ చేసే డ్రమ్ములు,నీటి తొట్టెలు, పూల కుండీలు మరియు డ్రైనేజీలలో లార్వా కొరకు వెతికారు. అక్కడక్కడ నీటి తొట్టెలు మరియు డ్రమ్ములలో లార్వాను కనుగొని వారానికి ఒకసారి తాగునీటి వనరులను శుభ్రపరచు కొని లార్వా లేకుండా చూసుకోవాలని స్థానిక ప్రజలకు వారు అవగాహన కల్పించారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా చేసి దోమ లార్వాల గురించి ప్రజలకు మంచి అవగాహన కల్పించి దోమల పెరుగుదలను అరికట్టి దోమల వల్ల వచ్చే మలేరియా డెంగ్యూ వంటి జబ్బులకు అడ్డుకట్ట వేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కాలనీలో లార్వా పెరిగేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని, ఇక్కడ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రజలకు మరింత అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా మలేరియా సిబ్బందికి సూచించారు. అనంతరం ఫైలేరియాతో ఇబ్బంది పడుతున్న ఆయేషా అనే మహిళకు మార్బిడిటీ మేనేజ్మెంట్ మరియు డిఫార్మిటీ ప్రివెన్షన్ కిట్టును అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, అర్బన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి అబ్దుల్ మునాఫ్, మద్దయ్య, మలేరియా సూపర్వైజర్ శ్రీధర్ మూర్తి, వార్డు సచివాలయ ఆరోగ్య కార్యదర్శి కల్పన ఆశా కార్యకర్త శ్రీదేవి పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని సేవలో ఎన్నికల కమిషన్ అధికారులు





**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 11 :** శ్రీకాళహస్తీశ్వర దేవస్థానాన్ని ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాల రాష్ట్ర ఎన్నికల కమిషన్ అధికారులు నీలం సహాని, రాణి కుముదిని శుక్రవారం దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు దక్షిణ గాలి గోపురం వద్ద స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు కల్పించారు. దర్శన అనంతరం మృత్యుంజయ స్వామి సన్నిధి వద్ద వేద పండితులచే ఆశీర్వచనం ఇప్పించి, స్వామి, అమ్మ వార్ల తీర్థప్రసాదాలను అందజేశారు.

## కరువు మండలాల్లో రుణాల రీ షెడ్యూల్ అవకాశం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం పెన్ పవర్ ఏప్రిల్ 11 :** జిల్లాలోని కరువు మండలాల్లో రుణాలు రీ షెడ్యూల్ అవకాశం కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి తెలిపారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రత్యేక జిల్లా కన్సల్టేటివ్ కమిటీ సమావేశాన్ని బ్యాంకు అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 2024-25 రబీ వర్షాభావ పరిస్థితుల నిబంధనల మేరకు మన జిల్లాలోని 32 మండలాల్లో 7 మండలాలను "కరువు ప్రభావితమైనవి"గా ప్రకటించారు. అందులో 06 మండలాలు తీవ్రమైన కరువు ప్రభావితమైనవిగా మరియు 01 మండలాన్ని మోస్తరు కరువుగా జిల్లా గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ప్రకటించడం జరిగిందని ఈ నేపథ్యంలో నిబంధనల మేరకు బెలుగుప్ప, గుంతకల్లు, పెద్దవడుగూరు, తాడిపత్రి, ఎల్లనూరు, యాడికి మరియు విడపనకల్ మండలాలకు కరువు జాబితాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. వ్యవసాయ శాఖకు సంబంధించి కరువు ప్రభావిత 7 మండలాలకు రీ షెడ్యూల్ చేసుకునే విధంగా ఆర్ఎస్కె సిబ్బంది ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. కరువు పీడిత మండలాల్లో రైతులు ఈఅవకాశాన్ని వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం బి. నర్సింగ్ రావు, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరి, నాబార్డ్ డీడీఎం అనురాధ, సాంఘిక సంక్షేమ శాఖ జెడి రాధిక, బిసి కార్పొరేషన్ డిడి సుబ్రమణ్యం, అధికారులు, వివిధ బ్యాంకుల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జనకపురిని తలపించిన కళ్యాణ వేదిక కళాకృతులు

### - తెలుగుదనం ఉట్టిపడేలా రాములవారి కళ్యాణ వేదిక








**ఒంటిమిట్ట పెన్ పవర్ ఏప్రిల్ 11 :** ఒంటిమిట్టలో జరుగుతున్న శ్రీ సీతారాముల కల్యాణం కోసం టీటీడీ ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా త్రేతాయుగంనాటి జనకపురిని గుర్తుకు తెచ్చేలా కల్యాణవేదికను అందంగా తీర్చిదిద్దారు. వేదిక రంగురంగుల పుష్పాలతో చూపరులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. వేదికపై, ప్రాచీన ఆలయాలలోని కళాకృతులు, దశావతారాల సెట్టింగు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీతారాముల కల్యాణాన్ని వీక్షించేందుకు వచ్చిన భక్తులు పుష్పాల అలంకరణ చూసి ముగ్ధులయ్యారు. ప్రత్యేకంగా వరి గింజలతో మండపం ఏర్పాటు, చెరుకులు, టెంకాయ గెలలు, టెంకాయపూత, అరటి ఆకులు, మామిడాకులు, మామిడికాయలు, హెలికానియమ్స్, టార్చ్ జింజర్, నీలం ఆర్కిడ్, రెడ్ ఆంథూరియం తదితర విదేశీ జాతుల పుష్పాలతో కల్యాణవేదికను అలంకరించారు.

ఇందుకోసం 4 టన్నుల సంప్రదాయపుష్పాలు, 60 వేల కట్ ఫ్లవర్స్ వినియోగించారు. టీటీడీ ఉద్యానవన విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాసులు పర్యవేక్షణలో రెండు రోజులపాటు 120 మంది అలంకరణ నిపుణులు, 120 మంది టీటీడీ సిబ్బంది ఇందుకోసం పని చేశారు.

## మహానేత మహాత్మా జ్యోతిరావ్ పూలే 199వ జయంతి వేడుకలు

### - ఘన నివాళులు నివాళులర్పించిన ధర్మవరం బిజెపి నాయకులు





**ధర్మవరం పెన్ పవర్ ఏప్రిల్ 11 :** మహానేత, సామాజిక న్యాయ పోరాట యోధుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే 199వ జయంతి సందర్భంగా ధర్మవరం కాలేజీ సర్కిల్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మల. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావ్ పూలే జీవిత విధానం, ఆయన చేసిన సేవలు ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలవాలని, బహుజనుల అభ్యున్నతికి ఆయన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. మహిళల విద్యకు మొదటి అడుగు వేసిన మహాత్మా పూలే అని, సమానత్వం కోసం ఆయన చేపట్టిన ఉద్యమాలు నేటికీ ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయని వారు చెప్పారు. అందరూ కలిసి మహాత్ముడి సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను నెరవేర్చే దిశగా పని చేయాలని సంకల్పం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేష్, మాజీ రూరల్ అధ్యక్షు భక్తవత్సల నాయుడు, మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గీతా మాధురి, లక్ష్మీ ప్రసన్న, చిగురుపాటి లక్ష్మిగారు, మైనార్టీ నాయకులు నబి రసూల్, చంద్రమౌళి, శేఖర్ చంద్రశేఖర్, శ్యామ్ రావు, పోతుకుంట రాజు, కుంచపు నారప్ప, బోయ పెద్ద లింగమయ్య బ్రదర్స్, మిరియాల అంజి, గుండా పుల్లయ్య, పోతు నాగేపల్లి లక్ష్మీనారాయణ, రాధమ్మ మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతి బా పూలేకి ఘన నివాళులు




**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 11 :** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ కార్యాలయం నందు జయంతి వేడుకలు పట్టణ బీసీ అధ్యక్షుడు పోలూరు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడుతూ బడుగు బలహీన బీసీల అభ్యున్నతికి పాటుపడిన మహానుభావుడని వారి సతీమణి సావిత్రిబాయి పూలే వారు కూడా నిరక్షరాశులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంలో ముందున్నారని తద్వారా బీసీలందరూ కూడా విద్యావంతులై వ్యాపార రంగంలో గానీ రాజకీయ రంగంలో గానీ అభివృద్ధి చెందారని వారిని ఆదర్శంగా తీసుకుని స్వర్గీయ నందమూరి తారక రామారావు బీసీలకు తెలుగుదేశం పార్టీ నందు సముచిత స్థానం కల్పించాడని తద్వారా వాళ్లు స్థానిక సంస్థల్లో గాని వ్యాపార రంగంలో గానీ రాజకీయాలలో గాని అభివృద్ధి చెందారని వారి బాటలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు బీసీలకు తెలుగుదేశం పార్టీ నందు కీలక పదవులు ఇచ్చారని తెలుగుదేశం ఎప్పుడు బీసీలకు అండగా ఉంటుందని అలాగే శ్రీకాళహస్తి మాజీ మంత్రివర్యులు కీర్తిశేషులు శ్రీ బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ,కూడా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బీసీలకు అన్ని రంగాలలో వారికి సహాయపడ్డాడని స్థానిక సంస్థల్లో గాని వ్యాపారంగంలో గాని వారిని ప్రోత్సహించాడని ఇప్పుడు వారి తనయుడు శ్రీకాళహస్తి శాసనసభ్యులు శ్రీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కూడా బీసీలను అక్కున చేర్చుకుని వారికి సముచిత స్థానం కల్పిస్తున్నాడని కొనియాడారు ఈ కార్యక్రమంలో బీసీ పట్టణ అధ్యక్షులు పోలూరు శ్రీనివాస్ రెడ్డి, రేణుకా దేవి , సుమతి ,ప్రతాప్ మురళి, ఆర్మగం, శివారెడ్డి ,దొరబాబ తదితరులు పాల్గొన్నారు.


## రాష్ట్ర మరియు జిల్లా ఆదేశాల మేరకు గావ్ చలో పల్లెకు పోతాం




**శ్రీ కాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 11 :** కెవీబీపురం మండలంలో శుక్రవారం కారం రాష్ట్ర మరియు జిల్లా ఆదేశాలు మేరకు లిగావ్ చలో పల్లెకు పోతాంలి కార్యక్రంలో భాగంగా కోవనూర్ లోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, అంగన్ వాడి కేంద్రాన్ని,సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహము, ప్రభుత్వ సచివాలయాను సందర్శించడం జరిగింది ఈ కార్యక్రంలోబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కంద్రిగ ఉమా మాట్లాడుతూ ప్రాధమిక కేంద్రంలో ప్రధాన మంత్రి మాతృ వందన యోజన క్రింద మహిళకు 5000 వేల రూపాయిలు గురించి ఆయుష్మాన్ భరత్ కార్డులు, అంగన్వాడీ లోని పాలు మరియు గుడ్లను పరిశించారు.

తల్లి బిడ్డకు గర్భవతులు బాలింతలకు పోస్తికఆహారం లోపం లేకుండా ఉండేల కేంద్రం అందిస్తున్న పౌష్టికాహారం గురించి తెలియపరిచారు సచివాలయం లోలిలి అటల్ అవశయోజనలిలిలి క్రింద ఇల్లు లేని వారికీ ఇల్లు పెట్టమని కోరడమేనది ఈ కార్యక్రం లో మండల బిజెపి అధ్యక్షులు నాలి బాబు యాదవ్, ప్రభుత్వం ఇస్తున్నటువంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఇందుకు సేకరించాలని ఆయన అధికారులను ఉద్దేశించి పలు సూచనలు అందించారు ఈ సందర్భంగా కోవనూర్ బూత్ అ అధ్య క్షుడు,బీజేపీ నాయకులు మాజీ బీజేపీ అధ్యక్షుడు మునిశేఖర్ యాదవ్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కళ్యాణ వెంకన్న ఆలయంలో ఘనంగా ముగిసిన పంగుణోత్తర ఉత్సవాలు



**నారాయణవనం/పెన్ పవర్/ఏప్రిల్ 11 :** మండల కేంద్రమైన నారాయణవనంలో వెలిసిన ప్రముఖ పుణ్యక్షేత్రం టిటిడి అనుబంధ ఆలయమైన పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం పంగుణోత్తర ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. 6 గంటలకు సుప్రభాత సేవతో స్వామి అమ్మవార్లను మేల్కొల్పి అనంతరం నిత్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు తర్వాత 9 గంటలకు కళ్యాణ వెంకన్నకు పద్మావతి అమ్మవారికి పాలు పెరుగు నెయ్యి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు తరువాత వివిధ పుష్పాలతో సూ మనోహరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకన్నను తిరుచువాహనంపై అధిరోహించి మాడు వీధులలో ఊరేగించారు. అనంతరం ఉభయ నాచారుల సమేత కళ్యాణ వెంకన్న పద్మావతి అమ్మవార్లను ఆలయ లోపల ప్రాంగణంలో ఊరేగించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.రాత్రి 10 గంటలకుఅమ్మవారి సన్నిధిలో శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకన్న పద్మావతి అమ్మవార్ల శయన సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో శనివారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ నిర్వహించారు. రాత్రి 10 గంటలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి సన్నిధిలో స్వామి అమ్మవార్లను దర్శించుకుని పసుపు కుంకుమ జాకెట్టు, తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి నాగరాజు, అర్జిత్ ఇన్స్పెక్టర్ భరత్, ఆలయ అర్చకులు శ్రీధర్ భట్టాచార్యులు, శ్రీనివాస భట్టాచార్యులు, ఆలయ సిబ్బంది, వాహన మోతగాళ్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం




**(3వ పేజీ తరువాయి)** అర్చకులు వేద ఆశీర్వాదం చేశారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం ముఖ్యమంత్రి దంపతులకు తిరుమల వేద పండితుల ఆధ్వర్యంలో విర్వహించే కల్యాణ వేదిక వద్దకు తరలివెళ్ళారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, లోక్ సభ సభ్యులు సీఎం రమేష్,టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు,టిటిడి ఈఓ శ్యామల రావు,జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, టిడిపి పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవి,తదితరులు పాల్గొన్నారు.

### అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం

## జీవితాన్ని ధారపోసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే





**(3వ పేజీ తరువాయి)** బాగుంటుందని, సమాజం, దేశం బాగుంటుందని, అప్పటిలోనే స్త్రీ విద్య అవసరాన్ని గుర్తించి మహిళల కోసం ఓ ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేశారని తెలిపారు. అంతే కాకుండా వారి శ్రీమతి అయినటువంటి సావిత్రిబాయి పూలేకు విద్య నేర్పించి, వారిని ఆ పాఠశాలలో ఉపాధ్యాయ రాలినిగా చేసిన మహనీయుడని అన్నారు. ఈ భారతదేశంలో మహాత్మా అని ఇద్దరినీ అంటారని, ఒకడు మహాత్మా గాంధీ అయితే మరొకరు మహాత్మ జ్యోతిబా పూలే మాత్రమే అని సామాజిక సంస్కరణలు, మానవ హక్కులు, సమ సమాజ స్థాపన, మహిళల విద్యాభివృద్ధికి నాంది పలికిన మహాత్ముడని అన్నారు. వారి ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం మనపై ఉందని తెలిపారు. వెనుకబడిన తరగతుల వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలను, అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టుతున్నదని వీటన్నింటిని ఉపయోగించుకుని బీసీ వర్గాల ప్రజలు మరింత అభివృద్ధి సాధించే దిశగా కృషి చేయాలని వాటిని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిబా పూలే సామాజిక సంస్కరణల నాంది పలికి, సామాజిక అసమానతల మీద పోరాటం చేసి మహాత్మా అని పేరు పొందినటువంటి మహానుభావుడన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహాత్మ జ్యోతిబా పూలే జయంతిని అధికారికంగా జరుపుకోవాలని ఆదేశించారని, మహాత్మ జ్యోతిబా పూలే ఆదర్శ బాటలో మనమందరము నడవాలన్నారు. జిల్లాలో అక్షరాస్యత పెరగాలని, ఆడపిల్లలు బాగా చదువుకోవాలని, వారికి కావాల్సిన అన్ని సదుపాయాలను చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. మహాత్మ జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకొని ఈ రోజున రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో అనంతపురం జిల్లా నందు స్వయం ఉపాధి పథకం ద్వారా అర్హులైన 477 మంది లబ్ధిదారులకు రూ. 11.61 కోట్ల మెగా చెక్ ను అందించే కార్యక్రమాలను చేపట్టుతున్నదని అన్నారు. అన్ని మండలాలు మరియు మున్సిపల్ కార్పొరేషన్ లలో లబ్ధిదారులను ఎంపిక చేసి వీరికి అందజేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో తెలియజేయడం జరుగుతుందని, దీనిని వెనకబడిన వర్గాల ప్రజలు అందరూ ఉపయోగించుకునే విధంగా ఇప్పటివరకు లబ్ది చేకూ రాలని కుటుంబాలకు దీనిని పొందాలని అన్ని కుటుంబాలు బాగు కావాలని ఈ ప్రభుత్వం ఆశిస్తున్నదని తెలిపారు. అనంతపురంలో వేసవికాలంలో వివిధ ఇంజనీరింగ్ పనులు రోడ్లు, వంతెనలు, వాటర్ ట్యాంకులు, వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. అనంతపురం జిల్లా నందు గౌరవ పార్లమెంటు సభ్యులు జిల్లాకి మంచి చేయాలని ఉద్దే శంతో అధికారులను, వివిధ సంస్థలను కలిసి అభివృద్ధి బాటకు కృషి చేస్తున్నారన్నారు. ఈ మధ్యనే జిజిహెచ్ లో అనంత మదర్స్ మిల్క్ బ్యాంకు ప్రారంభించడం జరిగిందని, ఎంపీ నిధుల నుండి 12 లక్షలు నిధులను మంజూరు చేసి ఏర్పాటుకు కృషి చేశారని, ఇలాంటి మదర్ మిల్క్ బ్యాంకులు హైదరాబాదు, తిరుపతి తర్వాత అనంతపురంలో ఏర్పాటు చేసుకున్నందుకు మనమంతా గర్వించదగ్గ విషయమని అన్నారు. వెనుకబడిన తరగతుల వారికి ఈ ప్రభుత్వం అందరి భాగస్వామ్యంతో మీరు చేసే విధంగా కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ సమావేశంలో వాల్మీకి వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకె ఈశ్వరయ్య, నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంగళ ఆదినారాయణ, రజిక వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, వివిధ బీసీ సంఘాల నాయకులు, ప్రతినిధులు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను, ఆదర్శాలను వివరించారు. అనంతరం బిసి కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్ మరియు కాపు కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి నిమిత్తం 477 మంది లబ్ధిదారులకు 4 కోట్ల 77 లక్షల సబ్సిడీ మరియు 6 కోట్ల 84 లక్షలు బ్యాంకు లోను మొత్తము 11.61 కోట్లు మెగా చెక్కును పార్లమెంటు సభ్యులు, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా యోగ, వివిధ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలను చేసిన విద్యార్థినీలకు అనంతపురం పార్లమెంటు సభ్యులు, జిల్లా కలెక్టర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, రామ్మోహన్, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, జిల్లా పరిషత్ సీఈవో రామచంద్ర రెడ్డి, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూవో రామాంజనేయులు, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, బిసి కార్పొరేషన్ డిడి సుబ్రమణ్యం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, వివిధ బీసీ సంఘాల నాయకులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట శ్రీ కోదండరాముడి సేవలో 'శ్రీవారి సేవకులు'

**ఒంటిమిట్ట పెన్ పవర్ ఏప్రిల్ 11 :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేసే లక్షలాదిమంది భక్తులకు శ్రీవారి సేవకులు విశేష సేవలందిస్తున్నారు. సాధారణ రోజులలో కడప, రాజంపేట, ప్రొద్దుటూరు, రాయచోటి నుండి దాదాపు 1000 మంది, ఏప్రిల్ 11వ తేదీ శ్రీ సీతారాముల కల్యాణం సందర్భంగా ఎండ వేడిని కూడా లెక్కచేయకుండా 2,500 మందికి పైగా శ్రీవారి సేవకులు సేవలందించారు. ఏప్రిల్ 11వ తేదీ శ్రీసీతారాముల కల్యాణానికి విచ్చేసే లక్షలాదిమంది భక్తులకు అందజేసేందుకు పిఏసిలో అక్షింతలు, ముత్యం, కంకణం కలిపి ప్యాక్ చేశారు. అదేవిధంగా అన్నప్రసాదాల ప్యాకింగ్ మరియు పంపిణీ, వాటర్ బాటిళ్ళు, మజ్జిగ ప్యాకెట్లు, క్యూలైన్ల క్రమబద్ధీకరణలో శ్రీవారి సేవకులు విశేష సేవలు అందించారు. ప్రత్యేకంగా మహిళా ఉద్యోగులు, వ్యాపారులు, గృహిణులు స్వామివారిపై ఉన్న భక్తితో ఉదయం 8 నుండి రాత్రి 10 గంటల వరకు బ్రహ్మోత్సవాలలో వివిధ విభాగాలలో సేవలందిస్తున్నారు.

## రిపబ్లిక్ క్లబ్ నూతన అధ్యక్షులుగా డాక్టర్ బీజే ప్రసాద్ ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం నియామకం



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 11 :** శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి,సూచనలతో రిపబ్లిక్ క్లబ్ నూతన అధ్యక్షులుగా డాక్టర్ బీజే ప్రసాద్, ఉపాధ్యక్షులుగా షేక్ అన్వర్ హుస్సేన్ కార్యదర్శిగా మన్మధరావు, జాయింట్ సెక్రటరీగా కె.చిరంజీవి, ట్రెజరర్ ఎం.దుర్గాప్రసాద్ శెట్టిగారు,కార్యవర్గ సభ్యులుగా నిండిగింటి సుబ్బరామి రెడ్డి, ఎం.మునిరాజా యాదవ్,ఆవుల సుబ్రహ్మణ్యం, అంతటి శ్రీనివాసులు, ఎన్.సుబ్రహ్మణ్యం, ఎం.సతీష్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. త్వరలో నూతన కార్యవర్గం పదవీ ప్రమాణం చేయనున్నారు.

# నేడే కోదండరాం స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవం



**కార్వేటినగరం/పెన్ పవర్/ ఏప్రిల్ 11 :** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బౌంటు వీధిలో వెలసిన శ్రీ హనుమంతు లక్ష్మణ సీత సమేత కోదండ రామస్వామి ఆలయంలో శనివారం ఉదయం మూలవర్లకు అభిషేకం, ఉత్సవ మూర్తులకు తిరుమంజనం, సత్యనారాయణ స్వామి వ్రతం, స్వామి వారికి సాయంత్రం కళ్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఈ కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలన ఏర్పాటు చేశారు.

# శ్రీకాళహస్తిలో ఆర్టీసీ ఉద్యోగుల నిరసన



**శ్రీ కాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 11 :** ఆర్టీసీ ఉద్యోగుల తమ సమస్యలు పరిష్కరించాలని రెండో రోజు శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో వద్ద నేషనల్ మజ్దూరీర్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. ఉద్యోగ భద్రత కల్పించే సర్క్యులర్ 1/19 అమలు చేయాలని, పదోన్నతులు కల్పించాలన్నారు. ఈ. హెచ్. ఎస్. స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

# యూపీఎస్సీ కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ ఏర్పాట్లు పూర్తి

### - జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు

**తిరుపతి /పెన్ పవర్/ఏప్రిల్ 11 :** ఈనెల ఏప్రిల్ 13న జిల్లాలో జరగనున్న యూపీఎస్సీ కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్(1) 2025 మరియు నేషనల్ డిఫెన్స్ అకాడమీ & నావల్ అకాడమీ ఎగ్జామినేషన్(1) 2025 సంబంధించిన పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రముల వివరాలు : 50005. శ్రీ పద్మావతి బాలికల ఉన్నత పాఠశాల, టిటిడి, వెస్ట్ చర్చి రోడ్డు, బాలాజీ కాలనీ, తిరుపతి. 50001 శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల, (వింగ్-'A'), శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్ దగ్గర, SPW డిగ్రీ కళాశాల పక్కన, తిరుపతి. 50002 శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల, (వింగ్-'B'), శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్ దగ్గర, SPW డిగ్రీ కళాశాల పక్కన, తిరుపతి. ఈ సమావేశంలో ఆర్డీవో తిరుపతి రామ్మోహన్, UPSC నుండి శ్రీ ఎన్.కె. స్వామి, డిప్యూటీ సెక్రటరీ మరియు సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# మూలకు 'నటభూషణ' బిరుదు ప్రధానం : జింకా సుబ్రహ్మణ్యం





**కడప పెన్ పవర్, రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 11 :** వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి నాటక రంగానికి చేసిన సేవలను గుర్తించి చదువుల సాహిత్య కళావేదిక మరియు బాల సాహిత్య సాంస్కృతిక సేవా సమితి వారు 2025 ఏప్రిల్ 13వ తేదీ ఆదివారం ఉదయం మూలకు 'నటభూషణ' బిరుదు ప్రధానం చేయడం అభినందనీయమని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం తెలియజేశారు. ఈ సందర్భంగా జింకా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కవిగా, రచయితగా, విమర్శకునిగా, నాటక కర్తగా, నటునిగా, నాటక దర్శకునిగా మల్లికార్జున రెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయమని, హరిశ్చంద్రుడు, భీముడు,దుర్యోధనుడు, శ్రీకృష్ణదేవరాయలు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, భవాని శంకర్ మొదలైన అనేక పాత్రలను జనరంజకంగా పోషించి ప్రేక్షకాదరణ పొందారని అన్నారు. ఆయన 2015లో నంది నాటకోత్సవాలకు న్యాయమూర్తిగా వెళ్లారని, 2023లో మల్లికార్జున రెడ్డి రచించిన పరిశోధనా గ్రంథం 'నాటక వికాసం 'ఉత్తమ నాటక విమర్శ గ్రంథంగా నంది అవార్డు సాధించిందని,సామాజిక ప్రయోజనాన్ని ప్రాణవాయువుగా మలచి మల్లికార్జున రెడ్డి రచించిన యమసభ,నిత్య శంకితులు, అనురాగ స్పర్శ, విలువలు మారుతున్నాయ్ నాటికలు ప్రదర్శింపబడి ప్రేక్షకాదరణ పొందాయని అన్నారు. ఆయన తెలుగు నాటకంపై అనేక జాతీయ సదస్సులను నిర్వహించారని, మరెన్నో జాతీయ,అంతర్జాతీయ సదస్సుల్లో నాటక సంబంధమైన ఉత్తమ పరిశోధన పత్రాలను సమర్పించారని అన్నారు. నటునిగా ఉంటూ వందలాదిమంది నటులను సత్కరించిన ఘనత ఆయనదేనన్నారు.'నటభూషణ' బిరుదును స్వీకరించబోతున్న సందర్భంగా మల్లికార్జున రెడ్డికి వైయస్సార్ జిల్లా రచయితల సంఘం గౌరవాధ్యక్షులు షేక్ హుస్సేన్ సత్యాగ్ని, గౌరవ సలహాదారులు డాక్టర్ పి సంజీవమ్మ,అలపర్తి పిచ్చయ్య చౌదరి, ఉపాధ్యక్షులు విద్వాన్ గానుగపెంట హనుమంతరావు, డాక్టర్ చింతకుంట శివారెడ్డి, కార్యదర్శి డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, సంయుక్త కార్యదర్శులు భూమి రెడ్డి స్వరూపారాణి, డాక్టర్ పొదిలి నాగరాజు, కోశాధికారి డాక్టర్ రెడ్డి శేఖర్ రెడ్డి కార్యవర్గ సభ్యులు డాక్టర్ జి.వి.సాయి ప్రసాద్, డాక్టర్ అనుగూరు చంద్రశేఖర రెడ్డి, డాక్టర్ పెద్దిరెడ్డి నీలవేణి, డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, డాక్టర్ పాలెం వేణుగోపాల్, డాక్టర్ తవ్వా వెంకటయ్య, డాక్టర్ తుమ్మలూరు సురేష్, డాక్టర్ సిద్ధ మూర్తి రాజగోపాల్ రెడ్డి,డాక్టర్ కోడూరు స్వతంత్ర బాబు అభినందనలు తెలియజేశారు.

# ఎస్సీ ఎస్టీ సమస్యలను వెంటనే పరిష్కారం...




చిత్తూరు, పెన్ పవర్ ఏప్రిల్ 11 : జిల్లాలో ఎస్సీ ఎస్టీ లకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కారం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి నిఘా మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, డిఆర్ఓ మోహన్ కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికారత అధికారి జి.చిన్నయ్య పాల్గొన్నారు. ఈ సమావేశంలో గత సమావేశంలో సభ్యులు తెలిపిన సమస్యలు వాటికి సంబందిన తీసుకున్న చర్యలుతో పాటుగా ఈ సమావేశంలో డివియంసి సభ్యులు, ఇతరులు సభ్యులు సభ దృష్టికి తెచ్చిన సమస్యల పై జిల్లా కలెక్టర్ చర్చించారు. డివియంసి సభ్యులు మాట్లాడుతూ పుంగనూరు పట్టణం లోని గిరిజన గురుకుల బాలికల వసతి గృహంలో113 మంది బాలికలు ఉన్నారని. నాలుగు మరుగుదొడ్లు మాత్రమే ఉండటంతో బాలికలు ఇబ్బంది పడుతున్నారని అదనంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని, పూనూరు మండలం పరిధిలో ఎస్టీ కాలని వద్ద వయోవృద్ధుల కోసం అనాథాశ్రమ నిర్వహించడం జరుగుతుందని దానికోసం ఐదు ఎకరాలు భూమిని మంజూరు చేయాలని, ఎస్టీలకు సంబంధించి ఎరుకుల సుగాలి యానాది నక్కల వాళ్ళ సాంప్రదాయా కళాకారులకు పెన్షన్లు మంజూరు చేయాలని, సోమల,సదుం మండలాల్లో యానాదుల అనుభవంలో ఉన్న భూములు అగ్రకులాలు వారి ఆక్రమించుకు న్నారని, వీరిపై దౌర్జన్యాలు చేస్తున్నారని దీనిపైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కి విన్నవించారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు, డీఎస్పీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు డివిఎంసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్‌కెవివై మరియు ఎంఐడిహెచ్ కింద


# రాష్ట్రంలో అత్యధికంగా జిల్లాకు రూ.20 కోట్లు సహాయం : కలెక్టర్

### మామిడి రైతులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించాలి

### ఉద్యాన పంటల దశ దిశ మార్చే శక్తి ముఖ్యమంత్రి కి ఉంది : పూతలపట్టు ఎమ్మెల్యే



చిత్తూరు, పెన్ పవర్ ఏప్రిల్ 11: చిత్తూరు జిల్లాలో మామిడి పంట సాగు విస్తీర్ణం పెరిగిందని, ఉత్పాదకత పెంచాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖల డైరెక్టర్ కె. శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం చిత్తూరు పట్టణం లోని ఎన్ పి సి పెవిలియన్ నందు మామిడి రైతులు,కొనుగోలుదారులతో నిర్వహించిన ఉద్యాన పంటల సదస్సు కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖల డైరెక్టర్,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు... లతో పాటు చిత్తూరు నగర మేయర్ అముద,పూతలపట్టు శాసనసభ్యులు కె.మురళీ మోహన్,చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత తదితరులు కార్యక్రమం లో పాల్గొన్నారు. కార్యక్రమం లో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను అతిథులు ప్రారంభం చేసి సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖల డైరెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అవసరమైన మేర మామిడి పంట విస్తీర్ణం జరిగిందని, ఉత్పాదకత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఒక హెక్టార్ కు 12 మెట్రిక్ టన్నులు ఉండగా, దేశంలోని గుజరాత్ లాంటి రాష్ట్రాలలో ఒక హెక్టార్ కు 15 వేల మెట్రిక్ టన్నులు ఉత్పాదకత ఉన్నదని,ప్రపంచ వ్యాప్తంగా చూస్తే మన దేశంలో ఒక హెక్టార్ కు సుమారు 9 మెట్రిక్ టన్నులు ఉండగా బ్రెజిల్ లాంటి దేశాలలో 20 నుండి 25 మెట్రిక్ టన్నులు ఉత్పాదకత ఉన్నదన్నారు. మామిడి పంటతో పాటు ఇతర ఉద్యాన పంటల ఉత్పాదకత, మార్కెటింగ్, ప్రాసెసింగ్, గిట్టుబాటు ధరల పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఆర్థిక ఇబ్బందులున్న నేపథ్యంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన పంటల సాగుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, గత 6 నుండి 7 నెలల కాలంలో లక్ష హెక్టార్లకు మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు అమలు చేశామని, దేశ స్థాయిలో గత సంవత్సర కాలంలో 1.12 లక్షల హెక్టార్లకు మైక్రో ఇరిగేషన్ అమలు చేసి దేశంలో ప్రథమ స్థానంలో నిలిచామన్నారు. ఉత్పాదకత లేని మామిడి తోటలను తిరిగి పునరుజ్జీవం చేసేలా,పంట తెగులు నివారణ పై శాస్త్రజ్ఞులతో పరిశోధనలు చేయిస్తున్నామని, బయో లిక్విడ్ వాడకం ద్వారా భూసారం పెంచగలిగితే ఉత్పాదకత పెరిగే పరిస్థితి ఉందని,తద్వారా గతంలో రూ. 5వేల వరకు ఆదాయం పొందే రైతు రూ.30వేల వరకు ఆదాయం చూడొచ్చన్నారు. మామిడి పంట ఉత్పాదకత తో పాటు మార్కెటింగ్, ప్రాసెసింగ్, ప్రకృతి విపత్తు సమయంలో రైతులను ఆదుకోవడం పై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. మొదటిసారిగా మామిడి పంటకు ఇన్స్యూరెన్స్ చేయడం జరుగుతున్నదని, 20 వేల మంది రైతుల ద్వారా ఇన్సూరెన్స్ కార్యక్రమం చేశామన్నారు. పూతలపట్టు ఎంఎల్ఏ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సాహసోపేతంగా ఒక సదస్సును ఏర్పాటు చేసి పరిష్కార మార్గం చూపాలని భావించిందని తెలిపారు. వ్యవసాయం లాభసాటిగా సాగాలని,రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలని, ఆర్థికంగా ఎదగాలన్న ఉద్దేశ్యంతో గత కొన్ని సంవత్సరాలుగా ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ పథకం ద్వారా ఉచితంగా మామిడి మొక్కల పంపిణీ, నీటి సౌకర్యం కల్పించడం ద్వారా మామిడి పంట సాగు విస్తీర్ణం జిల్లాలో పెరిగిందన్నారు. తిరుమలకు వచ్చే భక్తులకు క్యూ లైన్ లో, నడకదారిలో ఉచితంగా అందిస్తున్న ఆహారం, పాలు, మజ్జిగతో పాటు మామిడి జ్యూస్ ను కూడా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, మ్యాంగో బోర్డు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని అసెంబ్లీ వేదికగా కోరడం జరిగిందని, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తారన్న నమ్మకం ఉందన్నారు. దేశం లోనే మొదటిసారి ఇజ్రాయెల్ టెక్నాలజీని రాష్ట్రంలోని కుప్పంలో ప్రవేశపెట్టి ప్రపంచమంతా చిత్తూరు జిల్లా వైపు చూసేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. వ్యవసాయం దశ దిశ మార్చే శక్తి ముఖ్యమంత్రికి ఉందని తెలిపారు. మామిడి పంట పై వివిధ విశ్వవిద్యాలయాలో పరిశోధనలు జరుగుతున్నాయని, రైతులు శాస్త్రజ్ఞులు అందించిన సూచనలను పాటిస్తే మెరుగైన ఫలితాలను అందుకుంటారన్నారు. గ్రామ సచివాలయం స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు వ్యవసాయ అధికారులు రైతులకు సహాయం చేయడానికి అందుబాటులో ఉంటారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులకు, కొనుదారులకు, ప్రాసెసింగ్ యూనిట్ల యాజమానులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేసిందని, ఈ సదస్సు ద్వారా మెరుగైన ఫలితాలను ఆశిస్తున్నానన్నారు. జీవనదులు లేని, బోర్ నీటి పై లేక వర్షాల పై ఆధారపడి పంట పండిస్తున్న పరిస్థితుల్లో డ్రిప్ ఇరిగేషన్ ను ప్రవేశపెట్టి దేశంలో మొదటి స్థానం లో రాష్ట్రాన్ని నిలిపారన్నారు.



## ఓ రామ నీ నామమేమి రుచిరా.. నామ స్మరణతో మైమరిపించిన భక్తి సంగీతం





**ఒంటిమిట్ట పెన్ పవర్ ఏప్రిల్ 11 :** ఒంటిమిట్ట శ్రీ సీతారాముల కల్యాణోత్సవం సందర్భంగా శుక్రవారం కల్యాణ వేదికపై ఎస్వీ సంగీత నృత్య కళాశాల అధ్యాపకులు వందన, కళాశాల విద్యార్థులు ఆలపించిన సంకీర్తనలు భక్తులను మైమరిపించాయి. ఇందులో భాగంగా అధ్యా పకులు, విద్యార్థులు ఆలపించిన 'రామరామ రఘురామ పరాత్పర.., పాహి కళ్యాణ రామ పావన గుణ రామ....., ఎక్కడ జూచిన మన శ్రీ రాముడే....." తదితర సంకీర్తనలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. అంతకుముందు మధ్యాహ్నం 3.30 గంటలకు కుప్పంకు చెందిన శ్రీ మూర్తి బృందం మంగళ ధ్వని ఆహుతులను అలరించింది.

### మామిడి పంట ఇన్సూరెన్స్‌పై జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలకు

## వినతి పత్రం అందజేసిన మామిడి రైతులు







**చిత్తూరు/పెన్ పవర్/ఏప్రిల్ 11 :** చిత్తూరు ఎంపీసీ ఫంక్షన్ హాల్ నందు జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన మామిడి పంట ఉత్పత్తులు ఉద్యానవన పంట ఉత్పత్తు దారులు, గోలుదారులు, మామిడి గుజ్జు పరిశ్రమ యజమానులు, మామిడి రైతులతో కూడిన సమావేశంలో మామిడి రైతులకు సంబంధించిన మామిడి అంట ఇన్సూరెన్స్ పైన, మ్యాంగో బోర్డు ఏర్పాటు చేయాలని, బలుపు రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల కళాశాల విద్యార్థులకు మామిడి జ్యూస్ (శీతల పానీయం) కూల్ డ్రింక్ అందించాలని, తదితర ప్రతిపాదనలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం జిల్లా కలెక్టర్ వారికి, పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ గారికి, ఇచ్చి రైతు సమస్యలను సీఎం గారి దృష్టికి తీసుకెళ్లి పై ప్రతిపాదన అమలు చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్న చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి రావు పూలే గొప్ప సంఘ సంస్కర్త : డా.తులసి రెడ్డి




**పెన్ పవర్ వేంపల్లి ఏప్రిల్ 11 :** మహాత్మా జ్యోతి రావు పూలే గొప్ప సంఘ సంస్కర్త,సామాజిక విప్లవ కారుడని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి శ్లాఘించారు. శుక్రవారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు పూలే 198 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ 175 సంవత్సరాల క్రితం సమాజం లో అంటరానితనం,అస్పృశ్యత ఎక్కువగా వున్న రోజుల్లోనే వాటి నిర్మూలన కోసం పూలే నిర్విరామ కృషి చేశారన్నారు. స్త్రీలకు,అణగారిన వర్గాలవారికి చదువు ఎందుకు అనే రోజుల్లోనే స్త్రీ విద్యా వ్యాప్తికి,అణగారిన వర్గాలవారు అభ్యున్నతి కోసం పూలే కృషి చేశారు. పూలే జీవితచరిత్ర ప్రతి ఒక్కరికీ ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ కృష్ణ, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, చక్రాయ పేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి, పెండ్లి మర్రి మండల శాఖ అధ్యక్షుడు మహబూబ్ బాషా,డాక్టర్ సుబ్రమణ్యం, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,బద్రి,నాగరాజు, లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి కోవిలంపాడులో శ్రీరామనవమి వేడుకలు ప్రారంభం

**చంద్రశేఖరపురం, పెన్ పవర్, ఏప్రిల్ 11 :** చంద్రశేఖరపురం మండలం కోవిలంపాడు గ్రామంలో శ్రీరామనవమి వేడుకలను శ్రీ కోదండరామస్వామి దేవ స్థానంలో నిర్వహించనున్నట్లు శ్రీ కోదండ రామస్వామి దేవస్థాన కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 12న సుప్రభాత సేవ, నాదస్వర కచేరి, అత్యంత వైభవంగా శ్రీ సీతారామస్వామి వారి కళ్యాణ మహోత్సవము అనంతరం అన్నదాన కార్యక్రమం, రాత్రి 8 గంటలకు శ్రీ సీతారామ లక్ష్మణస్వామి వారి గ్రామోత్సవం, గ్రామోత్సవంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

## సాయిబాబా సత్సంగ మందిరంలో 18వ వార్షికోత్సవం



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 11 :** మండల కేంద్రమైన కేవీబి పురంలో వెలసిన సాయిబాబా సత్సంగ మందిరంలో 18 వ వార్షికోత్సవాన్ని ఈనెల 13వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు దీపారాధన కార్యక్రమం సాయి నామముతో ప్రారంభమై రాత్రి 7:30 గంటలకు సాయి ప్రసాద్ వినియోగం కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతుందని సాయిబాబా సత్సంగ సేవకు గురు శుక్రవారం 18 వార్షికోత్సవ సందర్భంగా గోడ పత్రిక లను ఆవిష్కరించారు ఆరోజు ఉదయం ఆరాధన సాయి నామం అల్పాహారం వారి బాబాకు నైవేద్యం సాయి ప్రసాద్ వినియోగం సాయి నామం ఇలా చిత్రపటాల గ్రామోత్సవం తదితర సాయిబాబా సత్సంగ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి పలు సత్సంగ సాయిబాబా భక్తులు ఇతర రాష్ట్రాల నుంచి కూడా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉన్నారని మండల ప్రజలందరూ సాయిబాబా భక్తులందరూ హాజరై అంతం చేయవలసిందిగా నిర్వాహక సాయి పదం భక్తులు అందరికీ ఆహ్వాన పత్రిక అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యక్ష దైవ సంభూతులైనటువంటి సాయిబాబా కార్యక్రమానికి అందరూ విచ్చేసి సాయి సంకీర్తన నామాలను ప్రబోధాలను ఆలయ ప్రసాదాలను స్వీకరించి భక్తికిముక్తులవు తారని సాయిగురుబంధుమిత్రులు పేర్కొన్నారు.

## మహాత్మ జ్యోతిరావుపులే జయంతి



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 11 :** వేడుకలు శ్రీకాళహస్తి నియోజకవర్గ "బీసీ" నాయకులు ఆధ్వర్యంలోశ్రీకాళహస్తి పట్టణం లో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్సులు గుమ్మడి పూడి ధశారదాచారి, గాలి చలపతి నాయుడు, రెడ్డివారి. గురువారెడ్డి, వన్నికులక్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్, మిన్నల్. రవి, డా!!ఉమేష్ రావ్, నివేదిత మోరే, బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు దొరయ్ రాజ్ రెడ్డి, కార్యదర్శి మునిరజా యాదవ్,పేట బాలాజీ,సోయిండి. ఈశ్వర్ రెడ్డి,బుజ్జి, నాగమల్లి దుర్గాప్రసాద్, భాస్కర్ గౌడ్,చింతగింజల సునీల్, తొట్టంబేడు భాస్కర్, పోలూరు. శ్రీనివాసులు, కన్నవరం హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో అన్నదాతకు భారీగా నష్టం

### కష్టాల్లో ఉన్న రైతుకు అండగా ఉంటాం సోమిరెడ్డి



**బ్యూరో రిపోటర్ పెన్ పవర్ నెల్లూరు, ఏప్రిల్ 11 :** వెంకటాచలం మండలం ఇస్కపాళెం, ఈదగాలి, తాటిపర్తిపాళెం, పూడిపర్తి గ్రామాల్లో తడిచిన ధాన్యాన్ని శుక్రవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న రాత్రి కురిసిన అకాల వర్షానికి కళ్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిచిపోవడానికి భాదాకరం అన్నారు. ఒక్కో గ్రామంలో వేలాది పుట్లు తడిచిపోయాయి అని ఇప్పుడు ఆ ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి రైతులకు ఖర్చులు రెట్టింపవుతున్నాయి అని ధాన్యం కూడా రంగుమారి తక్కువ ధరకు అడిగే అవకాశం ఉంది అన్నారు. ఈ క్రమంలో సమస్యను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం అన్నారు.


## టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**కావలి పెన్ పవర్- ఏప్రిల్ 11 :** సామాజిక ఉద్యమాలకు మార్గదర్శి,బహుజన చైతన్య దీప్తి, వివక్షలపై పోరాడి, మహిళా విద్యకు విశేష కృషి చేసిన సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కావలి టిడిపి కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 198 జయంతి వేడుకలు జరిగాయి.. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కావలి పట్టణం మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్ లో పార్టీ నాయకులతో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావుపూలే నవతరానికి ఆదర్శప్రాయుడని సమాజంలో కులవ్యవస్థ నిర్మూలన, స్త్రీ,పురుషులకు సమాన హక్కుల కోసం ఎంతగానో పోరాడిన సామాజిక యోధుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే అట్టడుగువర్గాల ఆత్మగౌరవ పోరాటానికి విద్యనే ఆయుధంగా అందించిన పూలే మహాశయుని ఆశయసాధనకి కృషి చేయడం మనందరి బాధ్యత అని కావలి నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి అండగా ఉంటారని ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు మహాత్మా జ్యోతిరావ్ పూలే అభిమానులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం

**- వేలాదిగా హాజరైన భక్తులు - భక్తులందరికి తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం, ముత్యంతో కూడిన తలంబ్రాల పంపిణీ**



















**కడప ఒంటిమిట్ట పెన్ పవర్ ఏప్రిల్ 11 :** ఒంటిమిట్ట శ్రీ కోదండరాముడి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం సాయంత్రం శ్రీ సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాదిగా హాజరైన భక్తులు స్వామివారి కల్యాణోత్సవాన్ని తన్మయత్వంతో తిలకించారు. రాములవారి కల్యాణానికి సంబంధించి సీతమ్మవారి కోరికను శాస్త్రరీత్యా తెలిపే కాంతకోరిక కార్యక్రమాన్ని 6 గంటలకు వేదిక మీద అర్చకులు నిర్వహించారు. సాయంత్రం 6.30 గంటలకు ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు శ్రీ సీతా రాముల కల్యాణం ప్రారంభమైంది. ముందుగా భగవత్ విజ్ఞాపనం, సభ అనుజ్ఞ, లోకకల్యాణం కోసం సంకల్పం చేయించారు. కల్యాణం లోని పదార్థాలన్నీ భగవంతుని మయం చేసేందుకు పుణ్యాహవచనం నిర్వహించారు. ఆ తరువాత రక్షాబంధనం, యజ్ఞోపవీతధారణ, వరప్రేశనం(కన్యావరణం), మధుపర్కార్చనం చేశారు. మహాసంకల్పం అనంతరం కన్యాదానం చేసి సీతారామచంద్రుల ప్రవరలను చదివారు. రాములవారి వంశస్వరూపాన్ని స్తుతించారు. అగ్నిప్రతిష్టాపన తరువాత సీతా రాముల తల మీద జీలకర్ర, బెల్లం ఉంచి శాస్త్రోకంగా కల్యాణ వేడుక నిర్వహించారు. తరువాత మంగళాష్టకం, చూర్ణిక పఠించి, మాంగళ్యసూత్ర పూజ, మంగళసూత్రధారణ, అక్షతారోపణం చేపట్టారు. స్వామి నివేదన, వేదస్వస్తి, మహదాశీర్వచనంతో కల్యాణఘట్టం పూర్తయింది.

**వైభవంగా శ్రీ సీతారాముల ఉత్సవర్ల శోభాయాత్ర :** స్వామివారి కల్యాణోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం శ్రీ సీతారాముల ఉత్సవమూర్తుల శోభాయాత్ర ఆలయం నుండి కల్యాణవేదిక వరకు వైభవంగా జరిగింది. మంగళవాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ శోభాయాత్ర వేడుకగా సాగింది. శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్‌లో శ్రీ సీతారాముల కల్యాణాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు.

**భక్తులందరికి తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం, ముత్యంతో కూడిన తలంబ్రాల పంపిణీ :** కల్యాణవేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గ్యాలరీల్లో కూర్చుని శ్రీ సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు విచ్చేసిన భక్తులందరికి శ్రీవారి సేవకులు తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం, ముత్యంతో కూడిన తలంబ్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో జే. శ్యామల రావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ శ్రీధర్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి నెమలిగుండ్ల రంగన్ని బ్రహ్మోత్సవాలు





**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 11 :** రాచర్ల మండలం జేపీచెరువు గ్రామ సమీపంలోని పురాతన పవిత్ర ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 12వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల కార్యక్రమాలను ఉద్దేశించి రాచర్ల పోలీస్ స్టేషన్ లో గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య ఎస్సై కోటేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సిఐ రామకోటయ్య వివరాలు వెల్లడించారు. మొత్తం 200 మందికి పైగా పోలీసు సిబ్బందితో భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటు రాచర్ల మీదుగా అటు అంబవరం మీదుగా వచ్చే వాహనాలకు ఆలయ సమీపంలో ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అక్కడి నుంచి భక్తులను ఆటోలలో ఉచితంగా ఆలయం వద్దకు చేర్చడం జరుగుతుందని దర్శనం అనంతరం తిరిగి పార్కింగ్ స్థానాల వద్దకు చేర్చడం జరుగుతుందని అన్నారు. అలానే శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి కళ్యాణం రోజున ప్రత్యేకంగా భద్రత ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గతంలో అక్షింతల కోసం భక్తులు ఎగబడే వారని ఇకమీదట అటువంటి పరిస్థితులు లేకుండా బారికేడ్లు, క్యూ పద్ధతిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలానే నెమలి గుండంలో స్నానమాచరించేందుకు నిబంధనలు మేరకు మాత్రమే అనుమతి ఉంటుందని అన్నారు.

బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా పోలీసులకు సహకరించాలని సిఐ రామకోటయ్య కోరారు కాకుండా నల్లమల లోని ఆలయ ప్రాంగణాన్ని , ఏర్పాటు చేసిన పార్కింగ్, బస్ స్టేషన్ , సీఐ రామకోటయ్య పరిశీలించి పోలీసుకు తగిన సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కగకుండా చూడాలని ఆదేశించారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు




**పెన్ పవర్, కంభం ఏప్రిల్ 11 :** మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా బీసీ నాయకులు వేముల రాజు తురక శేఖర్ ఆధ్వర్యంలో కంభం లోని కందులాపురం సెంటర్ నందు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పానుగంటి షాలెం రాజు హాజరైయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ సమాజంలో అట్టడుగు వర్గాల వారి కోసం ఆయన చేసిన సేవలు గొప్పవని పూలే బాలికల చదువు కోసం 1848లో పాఠశాలలను ప్రారంభించి పూలే గొప్ప సంఘసంస్కర్త అని అతని భార్య సావిత్రిబాయి పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యక్షురాలుగా చేశారని తెలిపారు. కుల వ్యవస్థలో బ్రాహ్మణవాదాన్ని విమర్శించడమే కాకుండా బ్రాహ్మణవాదాన్ని ఆధిపత్యాన్ని వ్యతిరేకించిన వ్యక్తి సమాజంలో స్త్రీ పాత్ర గొప్పదని స్త్రీ కి సమాన హక్కు కావాలని బాల్య వివాహాలను రద్దు చేయాలని అనేక పోరాటాలు చేశారు. విద్య అనేది ప్రాధాన్యమైనదని విద్య ద్వారా కుటుంబం బాగుపడుతుందని విద్యాభివృద్ధికి నాంది అని పేర్కొన్నారు. సమానత్వం స్వేచ్ఛ కలిగిన సమాజాన్ని కోరారు అంటరానితనాన్ని వ్యతిరేకించారు అంటరానితనం అసమానతలు విద్యకు దూరంగా ఉంటున్న సమాజంలో అనేకమైన పోరాటాలు చేసిన ఒక గొప్ప సంఘసంస్కర్తగా దేశ చరిత్రలో నిలిచారని వ్యక్తులు కొనియాడారు.

# కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం నెమలి గుండ్ల రంగ స్వామి

**గిద్దలూరు,పెన్ పవర్ ఏప్రిల్ 11 :** ప్రకృతి రమణీయ సోయగాలకు నిలయమైన నల్లమల అభయారణ్యంలో భక్తుల పాలిట కొంగుబంగారంగా అలరారుతున్న పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ నెమలిగుండ్ల రంగనాయకస్వామి క్షేత్రం. జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన క్షేత్రాల్లో నెమలిగుండ్ల క్షేత్రం ఒకటి .ఈ క్షేత్రం రాచర్ల మండలం జె.పి చెరువు సమీపంలో ఉంది. శ్రీ రంగనాయకస్వామి వారి పాదాల చెంత ప్రవహిస్తున్న గుండ్లకమ్మ నది ఉమ్మడి ప్రకాశం, గుంటూరు జిల్లాల గుండా ప్రవహించి ఉలిచి వద్ద సాగరంలో కలుస్తుంది.గుండ్లకమ్మ గుండ్లబ్రహ్మేశ్వరం వద్ద ఆవిర్భవించి నల్లమల్ల అడవిలో సుడులు తిరుగుతూ కొండకోనలు దాటి రంగనాయక స్వామి ఆలయం చెంత నెమలిగుండం వద్ద సరికొత్త రూపం దాల్చి వాగులు, వంకలు కలుపుకొని నల్లమల నుండి జనావాసంలో ప్రవేశించి ఒకవైపు దాహార్తిని తీరుస్తూ మరోవైపు పుడమి తల్లిని తడుముతూ నదీమతల్లిగా నీరాజనాలు అందుకుంటుంది. ఈ క్షేత్రంలో ఆహ్లాదకర వాతావరణం, అగాధమైన లోయ, రెండు కొండల మధ్యజాలువారుతున్న గుండ్లకమ్మ జల హెూరును కనులారా చూడాల్సిందే

**క్షేత్ర ఐతిహ్యం:** నల్లమల అడవిలో మయూర మహర్షి ఆశ్రమాన్ని ఏర్పరచుకొని శ్రీమహావిష్ణువును ప్రసన్నం చేసుకోవడానికి తదేక దీక్షలో తపము ఆచరించి తన ముక్కుపుటముతో ఒక గుండమును తవ్వాడు. మరుసటి ఉదయానికి ఆ గుండం జలమైందని ప్రతీతి. నెమలి ముఖ ఆకారంతో ఉన్న మహర్షి చేత నిర్మితమైనందున నెమలిగుండమనే పేరు సార్థకమైంది .దాని పక్కనే శ్రీమహావిష్ణువు రంగనాయకస్వామి రూపంలో స్వయంభుగా వెలయుటతో శ్రీ నెమలిగుండ్ల రంగనాయక క్షేత్రం గా వాసికి ఎక్కింది.

**రంగనాయకుని చరితం :** నల్లమల కొండల్లో ఇసుక గుండమనే చెంచుగూడెంలో బయన్న, బయక్కదంపతులు ఉండేవారు.వారి ఏకైక



కుమార్తె రంగ .తన కులాచారాన్ని ధిక్కరించి, కుల పెద్దలతో విభేదించి మహావిష్ణువునే పరిణయమాడాలనే తలంపుతో చెంచుగూడెం వదిలి నెమిలిగుండం చేరుకొని అక్కడ తపమాచరిస్తున్న మయూర మహర్షి ఎదుట తన మనోగతాన్ని వెల్లడించింది. తన మనోభీష్ట సిద్ధి కోసం మహర్షితో కలిసి తపమాచరించింది .ఎట్టకేలకు వారిరువురి తపస్సుకి చలించిన మహావిష్ణువు ప్రసన్నుడై రంగను భార్యగా స్వీకరించి మయూర మహర్షి కోరిక మేరకు నెమలిగుండం పక్కనే శ్రీరంగం పర్వతంపై స్వయంభుగా (పుట్టుశిల) వెలిసి భక్తుల పాలిట ఆరాధ్య దైవంగా, వేలాది కుటుంబాల ఇలవేల్పుగా పూజలు అందుకుంటున్నారు. భూలోకం చేరిన శ్రీమహావిష్ణువును వెతుక్కుంటూ వచ్చిన లక్ష్మీదేవి రంగసమేతుడైన స్వామివారిని చూసి కినుక వహించి కిలోమీటర్ దూరం నడిచి గుండ్లకమ్మ సమీపంలోని సొరంగానికి దగ్గరలో కొండపై తిష్టవేసిందని భక్తుల నమ్మకం, అందుకే స్వామివారిని దర్శించడానికి ముందు ఆదిలక్ష్మి అమ్మవారికి భక్తులు పూజలు చేయడం ఆనవాయితీ.ఈ ప్రదేశాన్ని లక్ష్మమ్మ వనంగా వ్యవహరిస్తారు. స్వామివారి సేవలో మయూర మహర్షితో పాటు అక్కడి కోతులు,తేనెటీగలు కూడా పాలుపంచుకొని పునీతమయ్యాయి.

**క్షేత్ర పవిత్రత :** ఏ క్షేత్రంలో కనిపించని విధంగా అరుదైన పవిత్రత ,గొప్పదనం నెమలిగుండ్ల రంగనాయక స్వామి క్షేత్రానికి ఉంది. నెమలిగుండంలో మునిగి స్వామివారి సన్నిధిలో అసత్యాలను ఒప్పుగా పలికి ప్రమాణం చేస్తే అట్టివారికి వారి వారసులకు స్వామివారు తిరుగులేని శిక్ష విధిస్తారని ఇక్కడ ప్రజల ప్రగాఢ విశ్వాసం .స్వామివారి శిక్ష విధింపును దాని తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఆలయ అర్చకులు, అధికారులు, ధర్మకర్తలు, సమీప గ్రామాల పెద్దలు ప్రమాణాలకు వచ్చిన ఉభయులకు నచ్చజెప్పి తిరుగు ముఖం పట్టిస్తారు.ప్రతి ఏటా చైత్ర శుద్ధ పౌర్ణమి ,బహుళ పాడ్యమి విదియ తిథుల్లో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. లక్ష్మమ్మవనంలో స్వామి దేవేరుల ఉత్సవమూర్తులకు ప్రత్యేక కల్యాణ వేదికపై కల్యాణోత్సవం నేత్రోత్సవంగా సాగుతుంది.

**శనివారం ప్రత్యేక పూజలు :** నల్లమలగిరుల్లో వెలసిన ఈ క్షేత్రంలో ప్రతి శనివారం స్వామివారికి అభిషేకాది ప్రత్యేక పూజలు జరుగుతాయి. వేలాదిమంది భక్తులు రాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి ఈ క్షేత్రాన్ని సందర్శించి మొక్కులు చెల్లించుకుంటారు. వివిధ ప్రాంతాల నుండి ముడుపులు కట్టుకుని, పుట్టు వెంట్రుకల మొక్కు, పెళ్లి మొక్కు,కోరికలు ఈడేరితే తీర్చుకునే మొక్కులతో వచ్చే భక్తులతో క్షేత్రం ప్రతి శనివారం కిటకిటలాడుతుంది.భక్తుల మొక్కులకు,ముడుపులకు స్వామివారి పాదాల చెంత అర్చక స్వాములు పూజలు చేసి స్వామివారి ఆశీస్సులను అందజేస్తారు. ఆలయం జనావాసాలకు పది కిలోమీటర్ల దూరంలో ఉన్నఈ క్షేత్రంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా వివిధ ఔత్సాహిక సంస్థలు,సంఘాలు,సత్రాల ఆధ్వర్యంలో అన్నదాన సత్రాలు నిర్వహిస్తున్నారు.

# వేంపాడు గ్రామంలో హెూం మంత్రి అనిత మార్నింగ్ వాక్

**అనకాపల్లి: పెన్ పవర్:** నక్కపల్లి మండలం వేంపాడులో హెం మంత్రి అనిత శుక్రవారం ఉదయం మార్నింగ్ వాక్ చేసారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి,నివాళులు అర్పించారు. వాకింగ్ చేస్తూ ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మార్నింగ్ వాక్ లో అన్ని వర్గాల ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. వేంపాడు ప్రజలుఅడుగడుగున మంత్రికి హారతులతో స్వాగతం పలికారు. వేంపాడులో సీసీ రోడ్డు అవసరమని మంత్రి గుర్తించారు. వేంపాడు రామాలయం వీధిలో సీసీ రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు.

# చెన్నై డైరక్టర్లకు ఏమైంది

**చెన్నై, ఏప్రిల్ 11, పెన్ పవర్:** ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో తెలుగు హీరోల హవా ఎక్కువైపోయింది. బాలీవుడ్ హీరోలను డామినేట్ చేస్తూ మన హీరోలు వరుస సక్సెస్ లను సాధించడమే కాకుండా వాళ్లకంటు ఒక సపరేట్ ఇమేజ్ ను కూడా క్రియేట్ చేసి పెట్టారు. ఇక రాజమౌళి ప్రభాస్ చేసిన బాహుబలి( సినిమాతో తెలుగు సినిమా స్థాయి అనేది అమాంతం పెరిగింది. ఇప్పటివరకు ఏ ఒక్క పాన్ ఇండియా సినిమా వచ్చినా కూడా తెలుగు సినిమాలు క్రియేట్ చేస్తున్న రికార్డులను బ్రేక్ చేయలేకపోతున్నాయి. ఇక ఇలాంటి క్రమంలోనే ఇండియాలో ఉన్న ప్రతి ఒక్క దర్శకుడు కూడా మన హీరోలతో సినిమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తూ ముందుకు సాగుతున్నారు. మరి మన హీరోలు వాళ్ళ కథలు నచ్చితే ఇతర భాషల్లో ఉన్న దర్శకులకు అవకాశాలను ఇస్తున్నారు. ముఖ్యంగా తమిళ్ దర్శకులకు ఎక్కువగా అవకాశాలను ఇస్తూ ముందుకు సాగుతున్నారు%ొ% ఇక ఈ మధ్యకాలంలో మన హీరోలతో తమిళ్ దర్శకులు చేసిన సినిమాలేవి కూడా పెద్దగా సక్సెస్ అయితే సాధించలేకపోతున్నాయి%ొ% పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా వచ్చిన బ్రో ని సినిమాని తమిళ్ డైరెక్టర్ అయిన సముద్ర ఖనిడైరెక్ట్ చేశాడు.ఈ సినిమా ఆశించిన మేరకు విజయాన్ని సాధించలేదు. ఇక దాంతోపాటుగా రీసెంట్ గా శంకర్ డైరెక్షన్ లో రామ్ చరణ్ హీరోగా వచ్చిన 'గేమ్ చేంజర్' సినిమా కూడా ఈ సంవత్సరం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి ఆశించిన మేరకు విజయాన్ని సాధించకపోవడమే కాకుండా రామ్ చరణ్ కు బ్యాడ్ నేమ్ కూడా తీసుకొచ్చింది%ొ%మరి ఇలాంటి క్రమంలో ప్రస్తుతం అల్లు అర్జున్ అట్లీ తో సినిమా చేస్తున్నాడు. మరి ఈ సినిమా ఎంతవరకు సక్సెస్ సాధిస్తుంది. అల్లు అర్జున్ కెరీయర్ ను ఎంతవరకు ముందుకు తీసుకెళ్తుంది. ఆయనకి ఇండియా సినిమా ఇండస్ట్రీ లో ఒక స్టాండర్డ్ అయితే ఉంది. మరి ఆ స్టాండర్డ్ ని అందుకొని ఈ సినిమా ముందుకు సాగుతుందా లేదంటే బాక్సాఫీస్ వద్ద భారీగా బోల్తా కొడుతుందా అనేది కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది%ొ%ఇక రీసెంట్ గా అల్లు అర్జున్ బర్త్ డే సందర్భంగా ఈ సినిమాకు సంబంధించిన ఒక వీడియోని రిలీజ్ చేశారు. మొత్తానికైతే ఈ సినిమా తొందర్లోనే రెగ్యులర్ షూట్ జరుపుకోబోతుంది అనే హింటు కూడా ఇచ్చారు. మరి ఏది ఏమైనా కూడా ఈ సినిమాతో అల్లు అర్జున్ ఎలాంటి సక్సెస్ ని సాధిస్తాడు. పుష్ప 2 సినిమాను మించి భారీ విజయాన్ని అందుకుంటాడా? లేదా అనేది తెలియాలంటే మాత్రం ఈ సినిమా రిలీజ్ అయ్యేంతవరకు వెయిట్ చేయాల్సిందే.

# 2026 తెలుగు హీరోలదే హవా



**హైదరాబాద, ఏప్రిల్ 11, పెన్ పవర్:** ఇప్పటివరకు తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఉన్న చాలామంది నటులు వాళ్ళను వాళ్ళు స్టార్లుగా ఎస్టాబ్లిష్ చేసుకోవడానికి అహర్నిశలు ప్రయత్నమైతే చేస్తున్నారు. ఇక పాన్ ఇండియాలో తెలుగు సినిమా ఇండస్ట్రీ నెంబర్ వన్ పొజిషన్ కి చేరుకుంటుంది అంటూ మన హీరోలు చాలా కాన్ఫిడెంట్ ను వ్యక్తం చేస్తున్నారు. రాబోయే వరుస సినిమాలతో భారీ విజయాలను అందుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లుగా తెలుస్తోంది%ొ%సినిమా ఇండస్ట్రీలో ఉన్న ప్రతి హీరో కూడా ప్రస్తుతం చాలా బిజీగా ఉన్నారు. ఒక్కో హీరో చేతిలో రెండు మూడు ప్రాజెక్టులు ఉండడమే కాకుండా మరికొన్ని కథలను వింటూ వాళ్ళందరిని లైన్ లో పెట్టే ప్రయత్నమైతే చేస్తున్నారు. ఇక దాదాపు రెండు నుంచి మూడు సంవత్సరాల వరకు మన స్టార్ హీరోలందరు బిజీగా ఉన్నారు. ఇక వరుసగా వాళ్ళు కమిట్ అయిన సినిమాలను చేసుకుంటూ ముందుకు సాగుతూ తమదైన రీతిలో సత్తా చాటుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారు. ఇక 2026వ సంవత్సరంలో తెలుగు సినిమా ఇండస్ట్రీ నుంచి వచ్చే సినిమాలు పాన్ ఇండియాను షేక్ చేయబోతున్నాయి అంటూ కొంతమంది సినిమా మేధావులు సైతం వాళ్ళ అభిప్రాయాలను తెలియజేస్తున్నారు. నిజానికి 2026 వ సంవత్సరంలో ఏ సినిమాలు వస్తున్నాయి అనేది మనం ఒకసారి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.2026 సంవత్సరం ప్రారంభం లో సంక్రాంతి కానుకగా మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో వస్తున్న సినిమాను రిలీజ్ చేస్తున్నారు. కాబట్టి ఈ సినిమాతో స్టార్టింగ్ లోనే భారీ విజయాన్ని దక్కించుకొని సినిమా ఇండస్ట్రీకి మంచి బూస్టప్ ని ఇవ్వాలనే ఉద్దేశ్యంలో దర్శకుడు అనిల్ రావిపూడి, చిరంజీవి ఉన్నట్టుగా తెలుస్తోంది%ొ%ఇక ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాను కూడా సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ సినిమా ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో పెను రికార్డులను క్రియేట్ చేస్తూ ముందుకు సాగుతుందని సినిమా మేకర్స్ మంచి కాన్ఫిడెంట్ తో ఉన్నారు%ొ%ఇక మార్చి లో రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు డైరెక్షన్ లో వస్తున్న 'పెద్ది' సినిమాను రిలీజ్ చేస్తున్నారు. ఇక దాంతోపాటుగా నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వస్తున్న 'ప్యారడైజ్' సినిమాని కూడా రిలీజ్ చేస్తుండడం విశేషం%ొ%ఇక ఈ రెండు సినిమాల మీద భారీ బజ్ అయితే ఉంది%ొ%2026 సమ్మర్ కానుకగా ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో వస్తున్న 'ఫౌజీ ' సినిమాని తీసుకొస్తున్నారు. ఇక ఇయర్ ఎండింగ్ లో అల్లు అర్జున్ హీరోగా అట్లీ డైరెక్షన్ లో సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇక మొత్తానికైతే 2026వ సంవత్సరంలో మన స్టార్ హీరోలందరు భారీ విజయాలను సాధించి పాన్ ఇండియాని షేక్ చేయాలని చూస్తున్నారు.ఇక ఒకరి తర్వాత ఒకరు కలెక్షన్ల సునామీని సృష్టించి తెలుగు సినిమా స్థాయి ఏంటో ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడానికి సన్నద్ధమవుతున్నట్టుగా తెలుస్తోంది%ొ% మొత్తానికైతే మూవీ లవర్స్ కి 2026వ సంవత్సరం మంచి ఎంటర్ టైన్ మెంట్ ను ఇవ్వబోతుందనేది మాత్రం చాలా స్పష్టంగా తెలుస్తోంది.

# పట్టణాల్లో పెరిగిన ఆస్తి పన్ను

**కాకినాడ, ఏప్రిల్ 11, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ పట్టణాలలో ఆస్తి (ఇంటి) పన్నులు పెరగడం వల్ల ప్రజలపై రూ. 320 కోట్లకు పైగా భారం పడుతోందని పట్టణ పౌర సమాఖ్య ఆరోపించింది. గత ఐదు సంవత్సరాలలో 100% పన్ను భారం పెరిగిందన్నారు. మోడీ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని వైసీపీ సర్కార్ ప్రవేశపెట్టిందని, పన్ను విధానాన్ని సమీక్షిస్తామని, పన్ను పెంచబోమని మాట ఇచ్చి, కూటమి ప్రభుత్వం తప్పిందని ఆరోపించారు.ఏపీలో మరోసారి గుట్టు చప్పుడు కాకుండా పన్ను పెంచారని, ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా పన్ను పెంపు రద్దు చేయాలని, ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానం చట్టం, జీవో రద్దు చేయాలని, ఆస్తి పన్ను పెంపుపై రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేపడతామని పట్టణ పౌర సమాఖ్య హెచ్చరించింది.2025బి 26 సంవత్సరాలకు సంబంధించి రాష్ట్రంలోని అన్ని నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీలలో ఆస్తి( ఇంటి) పన్నును గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వం పెంచిందని, గత సంవత్సరంతో పోల్చితే 15%, 2020బి21 సంవత్సరంతో పోలిస్తే 30% ఇంటి పన్ను పెరిగిందని పౌర సమాఖ్య కన్వీనర్ బాబురావు వివరించారు. దీనివలన 320 కోట్ల రూపాయల భారం గృహ యజమానులపై పడుతుందని, 2020వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి నాటి వైసిపి ప్రభుత్వం అద్దె విలువ ఆధారిత పన్ను విధానం స్థానంలో ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని ప్రవేశపెట్టిందని ఆరోపించారుప్రజలు వ్యతిరేకించినా చట్ట సవరణ చేసిందని, దానికనుగుణంగా జీవో 198 విడుదల చేసిందని ప్రతి సంవత్సరం 15% పన్ను పెంచే విధంగా ఆదేశాలు ఇచ్చారని ఆరోపించారు. 2021-22 ఆర్థిక సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం 15% పన్ను పెంచుతూ వచ్చారని, దానిపై పౌర సంఘాలు ఎన్నో ఆందోళనలు చేసినా గత ప్రభుత్వం లెక్క చేయలేదన్నారు.ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని సమీక్షిస్తామని, పన్నులు పెంచబోమని హామీ ఇచ్చారు. మేనిఫెస్టోలో పేర్కొన్నారని, 2024-25 సంవత్సరంలో కూడా పన్ను పెంపు కొనసాగిందని, 2024 ఏప్రిల్ నుండే పన్నులు పెరిగినందున, ఆ సంవత్సరం తగ్గించలేకపోయామని కూటమి ప్రజాప్రతినిధులు ప్రకటించారని గుర్తు చేశారు. ఈ సంవత్సరం పన్నుల పెంపుదల ఉండదని ప్రజలందరూ భావించారని, కానీ 2025 బి26 ఆర్థిక సంవత్సరానికి గుట్టు చప్పుడు కాకుండా పన్నులు పెంచడం శోచనీయమన్నారు.ఆన్ లైన్ లో పన్ను పెంచుతూ డిమాండ్ రూపొందించారని కూటమి ప్రభుత్వం మాట తప్పిందని, ప్రజలకు నమ్మకద్రోహం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజలు భారాలు మోయలేని స్థితిలో



ఉన్నారని, భారాలు వేయబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే ప్రకటించారు. కానీ దానికి భిన్నంగా ఒకేసారి 320 కోట్ల రూపాయల భారం వేయటం గర్హనీయమ్నారు.2020-21 సంవత్సరంతో పోలిస్తే ఇప్పటికీ 100% పన్నులు పెరిగాయి. గతంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే పన్ను పెంపుదల ఉండేది. కానీ 5 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం పన్నులు పెంచడం దుర్మార్గమన్నారు. ప్రతి సంవత్సరం స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ విలువల కొరకు భూముల విలువలను ప్రభుత్వం పెంచుతున్నది. దీని ఆధారంగా ఇంటి పన్నులు నిరంతరం పెరుగుతూనే ఉంటాయి. ఈ పన్నుల పెంపు భారం గృహ యజమానులపైనే కాకుండా పరోక్షంగా అద్దెదారులపై కూడా పడుతుందన్నారు.మరోవైపు కొత్తగా ఇళ్ళు, భవనాలు నిర్మించుకునేవారు, గదులు అదనంగా కట్టుకునే వారిపై పూర్తి ఆస్తి విలువ ఆధారంగా ఇంటి పన్ను వేస్తున్నారు. సవరిస్తున్నారు. దీంతో మరింత భారం పడుతున్నదన్నారు.ప్లాన్ ప్రకారం ఇళ్ల నిర్మాణాలు జరగలేదని, అదనపు కట్టడాలు నిర్మాణం జరిగాయని పేరు చెప్పి,%దీ=నా% లో రెగ్యులరైజ్ అయిన వాటిని అక్రమ కట్టడాలుగా గుర్తించి ఇంకా అదనంగా 50% పన్ను వేస్తున్నారు. ఈ రూపంలో 100 % నుండి 500% వరకు కొన్ని పట్టణాల్లో కొంతమందికి పన్నులు పెరిగాయన్నారు.పన్ను చెల్లింపు ఒక నెల ఆలస్యమైనా 24 శాతం వడ్డీ.. పెనాల్టీ రూపంలో వసూలు చేయటం అన్యాయమని 30 శాతం వరకు ఇంటి పన్ను పెంచి ఈ నెలాఖరు లోపల పన్ను చెల్లిస్తే ఐదు శాతం రాయితీ ఇస్తామని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వటం మోసపూరితమని ఆరోపించారు. పన్ను పెంచిన విషయం మరుగుపరిచి ,ఐదు శాతం రాయితీ గురించి చెప్పటం వంచించటమేనని పన్నులు పెరిగాయని గుర్తించాలన్నారు.తక్షణమే ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని పెంచిన పన్ను రద్దు చేయాలి. విలువ ఆధారిత ఇంటి పన్ను విధానం పూర్తిగా చట్టం 44/2020, జీవో 198 రద్దు చేయాలి. హామీ నిలబెట్టుకోవాలని, పలు పట్టణాల్లో గత నాలుగైదు ఏళ్లలో అడ్డగోలుగా పెంచిన పన్నులపై సమీక్ష చేయాలి. గతంలో జరిగిన తప్పులను సవరించాలని డిమాండ్ చేశారు.

# ఎన్ ఐఏ అధికారుల అదుపులో రాణా

**ముంబై, ఏప్రిల్ 11, పెన్ పవర్:**ముంబైలో జరిగిన 26/11 ఉగ్రవాద దాడులకు ప్రధాన సూత్రధారి, ఉగ్రవాది తహవ్వూర్ హుస్సేన్ రాణా ఎట్టకేలకు భారతదేశానికి తిరిగి వచ్చాడు. భారతదేశానికి చేరుకున్న తర్వాత అతన్ని కోర్టులో హాజరుపరిచారు. పాటియాలా హౌస్ కోర్టు రాణాను 18 రోజుల రిమాండ్‌కు పంపింది. ఐఎస్ఐలో పనిచేసి, లష్కరే తోయిబా, హర్కత్-ఉల్-జిహాదీ ఇస్లామీ వంటి ఉగ్రవాద సంస్థలతో సంబంధం కలిగి ఉన్న తహవ్వూర్ రాణాను ప్రత్యేక విమానంలో భారతదేశానికి తీసుకువచ్చారు. గురువారం రాత్రి 7 గంటల ప్రాంతంలో భారతదేశానికి చేరుకున్న రాణాను.. అధికారికంగా అరెస్టు చేసింది.రాణాను పాటియాలా హౌస్ కోర్టులో హాజరుపరిచింది. ఈ సమయంలో, ముంబై దాడులలో అతని ప్రమేయానికి సంబంధించిన ఆధారాలను కోర్టులో సమర్పించారు. 26/11 ముంబై దాడులకు సంబంధించి రాణా పంపిన ఈమెయిల్స్ సహా కేసుతో సంబంధం ఉన్న బలమైన ఆధారాలను పాటియాలా హౌస్ కోర్టుకు సమర్పించింది. ఉగ్ర కుట్రను వెలికితీయడానికి కస్టోడియల్ విచారణ చాలా కీలకమని కోర్టుకు తెలిపింది. ఉగ్రవాద దాడులను నిర్వహించడంలో రాణా పాత్రపై అధికారులు మరింత లోతుగా దర్యాప్తు జరపనున్నారు.పాకిస్తాన్‌లో జన్మించిన కెనడియన్ పౌరుడు తహవ్వూర్ హుస్సేన్ రాణా 26/11 ముంబై ఉగ్రవాద దాడుల్లో కీలక నిందితుడు గురువారం(ఏప్రిల్ 10) అమెరికా నుండి రహస్యంగా చార్టర్డ్ బిజినెస్ జెట్‌లో న్యూఢిల్లీకి తీసుకువచ్చారు. మీడియా కథనాల ప్రకారం, ఈ అప్పగింత ఆపరేషన్ గల్ఫ్‌స్ట్రీమ్ %+%550 ఉపయోగించి జరిగింది. ఈ విమానాన్ని వియన్నాకు చెందిన చార్టర్ సర్వీస్ నుండి అద్దెకు తీసుకున్నారు.

ఈ జెట్ బుధవారం స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుజామున 2.15 గంటలకు (భారతీయ కాలమానం ప్రకారం ఉదయం 11.45 గంటలకు) ఫ్లోరిడాలోని మయామి నుండి బయలుదేరింది. అదే రోజు స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 7 గంటలకు (భారతీయ కాలమానం ప్రకారం రాత్రి 9.30 గంటలకు) రొమేనియాలోని బుకారెస్ట్‌లో అది ల్యాండ్ అయింది. దాదాపు 11 గంటల పాటు రొమేనియన్ రాజధానిలో నిలిపివేశారు. గల్ఫ్‌స్ట్రీమ్ గురువారం స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 6.15 గంటలకు (భారతీయ కాలమానం ప్రకారం ఉదయం 8.45) బుకారెస్ట్ నుండి బయలుదేరి నేరుగా న్యూఢిల్లీకి బయలుదేరింది. అక్కడ గట్టి భద్రత మధ్య ల్యాండ్ అయింది. రాణా ఢిల్లీలో అడుగుపెట్టిన వెంటనే, జాతీయ దర్యాప్తు సంస్థ అతన్ని అధికారికంగా అరెస్టు చేసింది.భారత దర్యాప్తు సంస్థ ఎన్ ఐ ఏ 2011 సంవత్సరంలో తహవ్వూర్ రాణాపై తన చార్జిషీట్ దాఖలు చేసింది. దీని తరువాత, 2019 డిసెంబర్ 4న మొదటిసారిగా, దౌత్య మార్గాల ద్వారా రాణాను అప్పగించాలని భారతదేశం డిమాండ్ చేసింది. జూన్ 10, 2020న రాణాను తాత్కాలికంగా అరెస్టు చేయాలని డిమాండ్ చేయగా, జూన్ 22, 2021న అమెరికా ఫెడరల్ కోర్టులో తహవ్వూర్ రాణాను అప్పగించడంపై విచారణ సందర్భంగా భారతదేశం ఆధారాలను సమర్పించింది.రెండు సంవత్సరాల క్రితం, మే 16, 2023న, కాలిఫోర్నియా జిల్లా కోర్టు అతన్ని అప్పగించాలని ఆదేశించింది. దీని తరువాత, తహవూర్ అమెరికాలోని అనేక కోర్టులలో అప్పీల్ దాఖలు చేశాడు. కానీ అతని పిటిషన్లన్నీ తిరస్కరించారు. రెండు దేశాల మధ్య ఉన్న అప్పగింత ఒప్పందం ప్రకారం అతన్ని భారతదేశానికి పంపవచ్చని కోర్టు తన నిర్ణయంలో పేర్కొంది.

గత సంవత్సరం, రాణాను అప్పగించాలన్న భారతదేశం చేసిన అభ్యర్థనకు అమెరికా ప్రభుత్వం మద్దతు ఇచ్చింది. నవంబర్ 13న, రానా సుప్రీంకోర్టులో రిట్ ఆఫ్ సర్టియోరారీ కోసం పిటిషన్ దాఖలు చేశాడు. కానీ అది తిరస్కరణకు గురైంది. ఫిబ్రవరి 27న, అతను అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ

పిటిషన్ దాఖలు చేశాడు. దీనిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎలెనా కగన్ మార్చి 6న తిరస్కరించారు. ఈ తుది నిర్ణయం తర్వాత, రాణాను భారతదేశానికి తీసుకువచ్చారు.తహవ్వూర్ రాణా భారతదేశానికి చేరుకున్న వెంటనే, అతన్ని అరెస్టు చేశారు. ఆ తర్వాత అతన్ని కోర్టులో హాజరుపరిచింది. ఈ సమయంలో, ముంబై దాడులలో అతని ప్రమేయానికి సంబంధించిన ఆధారాలను కోర్టులో సమర్పించారు. రాణా తరఫు న్యాయవాది పీయూష్ సచ్‌దేవా కోర్టులో వాదనలు వినిపించారు. కోర్టును 20 రోజుల రిమాండ్ కోరింది. గంటల తరబడి మూసి తలుపుల మధ్య జరిగిన చర్చల తర్వాత, తెల్లవారుజామున 2:10 గంటలకు కోర్టు 18 రోజుల రిమాండ్ మంజూరు చేస్తూ తన నిర్ణయాన్ని ప్రకటించింది. ఆ వెంటనే రాణాను ప్రధాన కార్యాలయానికి తరలించారు

# రజతోత్సవ సభకు 3వేల బస్సులు

**వరంగల్, ఏప్రిల్ 11, పెన్ పవర్:**ఈనెల 27న వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ జరగాల్సి ఉంది. ఈ సభ ద్వారా మరోసారి గులాబి శ్రేణుల్లో ఉత్సాహం తేవాలి చూస్తున్నారు కేసీఆర్. కానీ అది అసాధ్యం అనిపిస్తోంది. సభకు రోజులు దగ్గరపడినా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం లేదు. కేవలం బీఆర్ఎస్ హడావిడి మాత్రం కనపడుతోంది. రోజుకి ఒక జిల్లా నేతలతో ఫామ్ హౌస్ లో కేసీఆర్ సమావేశం అవుతున్నారు. పార్టీ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నారు. నేతలు వెళు_న్నారు, వస్తున్నారు, కేసీఆర్ మాటలు వింటున్నారు కానీ.. సభపై ఎవరికీ ఉత్సాహం లేదని మాత్రం తెలుస్తోంది.అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ సభలకోసం విచ్చలవిడిగా ప్రభుత్వ సొమ్ము ఖర్చు చేసిందని కాంగ్రెస్ తీవ్రంగా విమర్శించింది. బీఆర్ఎస్ ని పొరుగు రాష్ట్రాల్లో విస్తరించేందుకు, అప్పట్లో బస్సు యాత్రలు చేసిన కేసీఆర్.. సీఎం హెూదాలో ఆ యాత్రలను చేపట్టారు. ప్రభుత్వ ఖజానా నుంచే సొమ్ము చెల్లించి పార్టీకి సోకులు చేసుకున్నారని తెలుస్తోంది. తాజాగా బీఆర్ఎస్ సభకోసం చేస్తున్న ఖర్చుపై కూడా సోషల్ మీడియాలో సెటైర్లు పడుతున్నాయి. పార్టీ సభ కోసం తెలంగాణ ఆర్టీసీ నుంచి 3 వేల బస్సులకోసం 8 కోట్ల రూపాయలు బీఆర్ఎస్ అడ్వాన్స్ గా ఇచ్చిందనే వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇదంతా ఎవడబ్బ సొమ్మంటూ కాంగ్రెస్ అనుకూల సోషల్ మీడియా అకౌంట్ల నుంచి కౌంటర్లు పడుతున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు దోచుకున్న సొమ్మును ఇప్పుడిలా విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారని అంటున్నారు.

పింక్ పార్టీ సభ కోసం 8 కోట్ల రూపాయలతో బస్సులా?



ఏం కష్టం చేసి ఇన్ని కోట్లు సంపాదించిన్రురా పింకీస్?

బీఆర్ఎస్ రజతోత్సవ సభకోసం ఇటీవల వెరైటీ ప్రచారం మొదలు పెట్టారు. కీలక నేతలంతా గోడలపై వాల్ పెయింట్స్ వేస్తూ ప్రచారం మొదలు పెట్టారు. బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా గోడలపై కుంచె పట్టి కేసీఆర్ పేరు రాశారు. దీనిపై సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ నడుస్తోంది. దొరల వద్ద తన ఆత్మాభిమామాన్ని ఆర్ఎస్ ప్రవీణ్ తాకట్టు పెట్టారని, ఒక జాతీయ పార్టీకి తెలంగాణ రాష్ట్ర అధినేతగా ఉన్న ఆయన, చివరకు కేసీఆర్ తో చేతులు కలిపి ఆయన భజన చేస్తున్నారని ఎద్దేవా చేశారు నెటిజన్లు.బీఆర్ఎస్ అధికారంలో ఉంటే రజతోత్సవ సభ పెద్ద ఎత్తున జరిగేది. అయితే ఇప్పుడు పార్టీ ప్రతిపక్షంలో ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ని దూరం పెట్టిన ప్రజలు, లోక్ సభ ఎన్నికల్లో అసలు పట్టించుకోలేదు. దీంతో ఆ పార్టీకి ప్రజల్లో ఉన్న క్రెడిబిలిటీ ఏంటో స్పష్టమైపోయిందని అంటున్నారు కాంగ్రెస్ నేతలు. రజతోత్సవ సభ అంటూ జనంలోకి వచ్చినా, సభా వేదికపై కేసీఆర్ రెచ్చిపోయినా ఎవరూ నమ్మే పరిస్థితి లేదంటున్నారు. 2023 ఎన్నికల సందర్భంగా కేసీఆర్ సభలకు జనాల్ని పోగు చేశారు, సభలు విజయవంతం అయ్యాయని చెప్పుకున్నారు, కానీ సభలకు వచ్చిన జనం బీఆర్ఎస్ కి మాత్రం ఓట్లు వేయలేదు. సభలకు హాజరైన వారిని చూసి, ఫలానా అభ్యర్థి విజయం ఖాయం అని అక్కడికక్కడే చెప్పేసిన కేసీఆర్, తాను పోటీ చేసిన స్థానంలోనే ఓడిపోవడంతో షాకయ్యారు. చాన్నాళ్లుగా ఆయన ప్రజలకు దూరంగా ఫామ్ హౌస్ లోనే ఉంటున్నారు. అసెంబ్లీకి వచ్చినా మొక్కుబడిగా మాట్లాడి వెళ్లిపోయారు. కనీసం ఈ సభలో అయినా నిజాలు మాట్లాడతారా..? గతంలో చేసిన తప్పుల్ని ఒప్పుకుంటారా..? ప్రజలు తమని ఎందుకు దూరం పెట్టారనే విషయాన్ని పరిగణలోకి తీసుకుంటారా..? వేచి చూడాలి.

# ఇది నా అడ్డా... కేఎల్ రాహుల్ 'కాంతార' సెలబ్రేషన్ వైరల్!

## చిన్నస్వామి స్టేడియంలో ఢిల్లీ విజయం

## కేఎల్ రాహుల్ అజేయంగా 93 పరుగులు

## కాంతార సినిమా స్ఫూర్తితో సంబరాలు

## పాయింట్ల పట్టికలో ఢిల్లీ అగ్రస్థానం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో గత రాత్రి జరిగిన మ్యాచ్ లో కేఎల్ రాహుల్ అద్భుతమైన బ్యాటింగ్‌తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై ఢిల్లీ క్యాపిటల్స్ ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో రాహుల్ బ్యాట్ తో విరుచుకుపడ్డాడు. 93 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును గెలిపించాడు. తనకు ఇష్టమైన చిన్నస్వామి మైదానంలో రాహుల్ చెలరేగి ఆడాడు. ఇది నా అడ్డా అనే అర్థం వచ్చేలా కాంతార సినిమాలోని సంజ్ఞతో గెలుపు సంబరాలు చేసుకున్నాడు. తద్వారా ఈ స్టేడియం తన సొంత మైదానమని రాహుల్ గర్వంగా ప్రకటించాడు. 164 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ ఆదిలోనే కొన్ని వికెట్లు కోల్పోయినా, రాహుల్ తన అద్భుతమైన ఆటతో జట్టును గెలిపించాడు. 53 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్సర్లతో 93 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. యష్ దయాల్ బౌలింగ్‌లో భారీ సిక్సర్ కొట్టి రాహుల్ విజయాన్ని పూర్తి చేశాడు. అనంతరం రాహుల్ చేసిన సెలబ్రేషన్ అందరి దృష్టిని ఆకర్షించింది.

మ్యాచ్ అనంతరం రాహుల్ మాట్లాడుతూ ఇది తన సొంత మైదానమని, ఇక్కడ ఆడటం తనకు ఎంతో అనుభూతినిస్తుందని చెప్పాడు. మ్యాచ్ తర్వాత తన సెలబ్రేషన్ కు కాంతార సినిమా కూడా ఓ స్ఫూర్తి అని తెలిపాడు. పిచ్ కొంచెం కష్టంగా ఉన్నప్పటికీ, వికెట్ల వెనుక 20 ఓవర్లు ఉండటం వల్ల పిచ్ ఎలా స్పందిస్తుందో తనకు అర్థమైందని రాహుల్ చెప్పాడు. మంచి ప్రారంభం లభిస్తే భారీ ఇన్నింగ్స్ సాధ్యమే అనుకున్నానని తెలిపాడు. కాగా, ఢిల్లీ క్యాపిటల్స్ ఈ టోర్నమెంట్‌లో ఓటమి లేకుండా పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది.

# కెప్టెన్‌గా తన రికార్డును తానే బద్దలు కొట్టనున్న ధోనీ

## మోచేతికి గాయం కారణంగా టోర్నీకి దూరమైన చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్

## అతడి స్థానంలో జట్టును నడిపించనున్న ధోనీ

## ఐపీఎల్‌లో అత్యధిక వయసు కలిగిన కెప్టెన్‌గా ఘనత



**హైదరాబాద్ పెన్ పవర్:** చెన్నై సూపర్ కింగ్స్ ఆటగాడు ఎంఎస్ ధోనీ నేడు మరో రికార్డును తన పేరున రాసుకోనున్నాడు. మోచేయి గాయంతో ఐపీఎల్ మిగతా మ్యాచ్‌లకు సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ దూరమయ్యాడు. దీంతో మిగిలిన మ్యాచ్‌లకు ధోనీ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. నేడు కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరగనున్న మ్యాచ్‌కు ధోనీ స్కిప్పర్‌గా వ్యవహరిస్తాడని కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ ధ్రువీకరించాడు. రుతురాజ్ జట్టుకు దూరం కావడం చెన్నైకి పెద్ద ఎదురు దెబ్బే. ఇప్పటికే ఆ జట్టు 5 మ్యాచుల్లో నాలుగింటిలో ఓడింది. పాయింట్ల పట్టికలో ప్రస్తుతం 9వ స్థానంలో నిలిచింది. గువాహటిలో గత నెల 30న రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గైక్వాడ్ గాయపడ్డాడు. గైక్వాడ్ మోచేతిలో చిన్న ఫ్రాక్చర్ ఉన్నట్టు ఫ్లెమింగ్ తెలిపాడు. మిగతా మ్యాచుల్లో ఆడేందుకు గైక్వాడ్ ప్రయత్నించినా దురదృష్టవశాత్తు వీలు కాలేదన్నాడు. ఇప్పటి వరకైతే అతడు టోర్నీకి దూరమైనట్టేనని పేర్కొన్నాడు. కాబట్టి మిగతా మ్యాచ్‌లకు ధోనీ సారథ్యం వహిస్తాడని చెప్పాడు. నేటి మ్యాచ్‌కు ధోనీ సారథ్యం వహిస్తే అతడి ఖాతాలో మరో రికార్డు వచ్చి చేరుతుంది. ఐపీఎల్‌లో అత్యంత పెద్ద వయస్కుడైన కెప్టెన్‌గా రికార్డులకెక్కుతాడు. ధోనీ వయసు నేటికి 43 సంవత్సరాల 278 రోజులు. 2023లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌కు ధోనీ 41 సంవత్సరాల 325 రోజుల వయసులో కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇప్పటి వరకు ఇదే రికార్డు కాగా, ఇప్పుడు 43 ఏళ్ల వయసులో జట్టుకు సారథ్యం వహిస్తున్న తొలి కెప్టెన్‌గా రికార్డును సొంతం చేసుకోబోతున్నాడు.

# సెంచరీ కొట్టినా.. ధోనీతో మాట్లాడలేకపోయా: ప్రియాంశ్ ఆర్య



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో ఆడిన నాలుగో మ్యాచ్‌లోనే సెంచరీ బాదేసీ అందరి దృష్టిని ఆకర్షించాడు యువ బ్యాటర్ ప్రియాంశ్ ఆర్య ఇటీవల చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో ఈ పంజాబ్ ఆటగాడు శతకంతో పరుగుల మోత మోగించిన సంగతి తెలిసిందే. అయితే, ఆ మ్యాచ్ తర్వాత ధోనీ తో మాట్లాడాలని అనుకున్నప్పటికీ.. తనకు ఆ అవకాశం దొరకలేదని చెప్పాడు. అదొక్కటే తనను బాధిస్తోందని అన్నాడు. "ధోనీ లాంటి గొప్ప ఆటగాళ్లపై ఆడే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. ఇలాంటి అవకాశం చాలా కొద్ది మందికి మాత్రమే వస్తుంది. వికెట్ల వెనుక ధోనీ సర్ ఉన్నప్పుడు ఒత్తిడి సహజమే. ఇక, అశ్విన్ లాంటి లెజండరీ బౌలర్లను ఎదుర్కొన్నప్పుడు టెన్షన్ ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో సెంచరీ సాధించడం చాలా ఆనందంగా ఉంది. మ్యాచ్ తర్వాత ధోనీ సర్‌ని కలిసి మాట్లాడాలనుకున్నా. కానీ, నేను ఇంటర్వ్యూ ముగించుకునేసరికి ఆయన వెళ్లిపోయారు. ఆయనతో మాట్లాడలేకపోయా" అని ప్రియాంశ్ ఆర్య చెప్పాడు. ఈ సందర్భంగా పంజాబ్ కోచ్ రికీ పాంటింగ్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ గురించి మాట్లాడుతూ.. "చెన్నైతో మ్యాచ్ కంటే ముందు రాజస్థాన్‌తో ఆడుతున్నప్పుడు తొలి బంతికే ఔట్ అయ్యా. దానికి చాలా బాధపడ్డా. కానీ పాంటింగ్ సర్, అయ్యర్ దాని గురించి ఒక్కసారి కూడా విమర్శించలేదు. బ్యాటింగ్ ఎలా మెరుగుపర్చుకోవాలో చెప్పి నాలో స్ఫూర్తి నింపారు" అని తెలిపాడు. ఏప్రిల్ 8న జరిగిన మ్యాచ్‌లో ఈ పంజాబ్ యువ ఓపెనర్.. చెన్నై బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఎనిమిది ఓవర్లలోనే ఐదు వికెట్లు పడిపోయినా.. ఏ మాత్రం భయపడకుండా క్రీజులో పాతుకుపోయాడు. కేవలం 39 బంతుల్లోనే శతకం సాధించి.. జట్టుకు అనూహ్య విజయాన్ని అందించాడు. దీంతో అతడి పేరు నెట్టింట మార్మోగింది.

# ఎటూ తేల్చుకోలేకపోతున్న ఐశ్వర్య



అలియా భట్ అద్భుతమైన లుక్స్

సక్సెస్, ఫెయిల్యూర్ రెండూ ఆర్టిస్టులకు నిద్ర పట్టనీయవు. ఒకవేళ సక్సెస్ వస్తే ఆ సక్సెస్ ను ఎలా నిలుపుకోవాలా అని ఆలోచిస్తూ తర్వాతి సినిమాల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. అదే ఫ్లాప్ అయితే తర్వాతి సినిమా అయినా ఇంకా బెటర్ గా ఉండాలని ఆ కోణంలో జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. అందుకే ఆర్టిస్టుని హిట్టూ, ఫ్లాపూ ఊపరాడనీయకుండా చేస్తాయంటారు. ఇప్పుడు తెలుగమ్మాయి ఐశ్వర్యా రాజేష్ కూడా అలాంటి పరిస్థితే ఎదుర్కొంటుంది. ఐశ్వర్యా రాజేష్ పేరుకే తెలుగమ్మాయి కానీ అమ్మడు తమిళంలోనే బాగా పాపులరైంది. తమిళంలో ఐశ్వర్య రాజేష్ ఎన్నో సినిమాలు చేసింది. వెంకటేష్ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ మూవీ సంక్రాంతికి వస్తున్నాంతో ఐశ్వర్యా రాజేష్ ఈ ఏడాది మంచి హిట్ అందుకున్న విషయం తెలిసిందే. ఆ సినిమాలో భాగ్యం పాత్రలో ఐశ్వర్యా రాజేష్ నటనకు అందరూ ఫిదా అయ్యారు. వెంకటేష్ తో పోటీ పడి మరీ ఐశ్వర్య ఆ సినిమాలో నటించింది. అయితే సంక్రాంతికి వస్తున్నాం సినిమా బ్లాక్ బస్టర్ అవడంతో పాటూ అమ్మడి పాత్రకు కూడా మంచి ప్రశంసలు రావడంతో ఐశ్వర్యకు వరుస ఆఫర్లు వస్తాయని, ఆమె కూడా వరుస పెట్టి సినిమాలు చేస్తుందని అందరూ అనుకున్నారు. కానీ ఇప్పటివరకు ఐశ్వర్య తన నెక్ట్స్ తెలుగు సినిమాను ఇంకా అనౌన్స్ చేయలేదు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో అందుకున్న సక్సెస్ ను కంటిన్యూ చేయాలని ఐశ్వర్యా రాజేష్ ఎంతో జాగ్రత్తగా ఉంటూ తర్వాతి సినిమాల ఎంపికలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటూ ఎటూ తేల్చుకోలేకపోతుంది. కాస్త లేటైనా సరే మంచి కథ వచ్చే వరకు సినిమాను ఒప్పుకోకూడదని డిసైడింది ఐశ్వర్యా. ఆల్రెడీ రెండు స్క్రిప్ట్స్ ను పూర్తి చేసిన ఐశ్వర్య ఈ ఏడాది తర్వాత వాటిని అనౌన్స్ చేసే ఛాన్సుంది. తమిళంలో కరుప్పర్ నగరం, మోహన్ దాస్ మరియు తీయావర్ కులైగల్ నడుంగ సినిమాలకు కమిట్ అయిన ఐశ్వర్యా ఆల్రెడీ షూటింగ్ లో ఉన్న కన్నడ సినిమా ఉత్తరాకాండలో కూడా నటిస్తోంది.





శ్రీలీల ఎప్పుడూ నెయిల్స్ చీర లుక్స్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com